RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 148 | మంగళవారం, 17 డిసెంబర్, 2024 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-



### సంక్రాంతి పండుగ నుంచి

## కొత్త రేషన్ కార్డులు

- మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన
- రాష్ట్రంలో అమలయ్యే చాలా ప్రభుత్వ స్కీమ్‌లకు రేషన్ కార్డు లింక్ ఉంది
- అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇస్తాం
- త్వరలో ఈ ప్రక్రియ షురూ అవుతుంది

హైదరాబాద్

కొత్త రేషన్ కార్డుల కోసం తెలంగాణలో లక్షలాది మంది ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. చాలా ఏళ్లుగా స్టేట్‌లో రేషన్ కార్డులు మంజూరు చేయలేదు. దీంతో కుటుంబాలు వేరు పడిన వారితో పాటు కొత్తగా మ్యారేజ్ చేసుకున్న వారు రేషన్ కార్డుల కోసం వెయిట్ చేస్తున్నారు. ఎప్పుడెప్పుడు కార్డులు జారీ .

# మోదం... ఖేదం

- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచింది
- ప్రజల మన్ననలు పొందింది
- అయితే మూసీ శుద్ధీకరణ, హైడ్రా విషయంలో కొంత వ్యతిరేకత వ్యక్తమైంది
- తొలి ఏడాదిలో మిశ్రమ ప్రగతిని చూపుతోంది
- ఎన్నికల హామీలపై పార్టీ పనితీరు అసమానంగా ఉంది



హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచింది. ఈ ఏడాది కాలంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్న ప్రభుత్వం.. ప్రజల మన్ననలు పొందింది. అయితే మూసీ శుద్ధీకరణ, హైడ్రా విషయంలో కొంత వ్యతిరేకత వ్యక్తమైంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచింది. తొలి ఏడాదిలో మిశ్రమ ప్రగతిని చూపుతోంది. ఎన్నికల హామీలపై పార్టీ పనితీరు అసమానంగా ఉంది. బీఆర్ఎస్ పదేళ్లలో చేసిన అప్పులను చూపుతూ చాలా హామీలను ఇంకా పెండింగ్‌లో పెట్టింది. కొన్నింటిని సమయానుకూలంగా అమలు చేయాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తొలి వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. డిసెంబర్ 1న ప్రారంభమైన ప్రజాపాలన విజయోత్సవాలు పేరుతో



## నేడే లోక్‌సభకు జమిలి ఎన్నికల బిల్లు

- బిల్లును ప్రవేశపెట్టనున్న కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్
- బిల్లును అధ్యయనం చేసేందుకు వీలుగా ఎంపీలకు బిల్లు ప్రతులు అందజేత
- డిసెంబర్ 20తో ముగియనున్న పార్లమెంటు శీతాకాల సమావేశాలు
- 'ఒకే దేశం ఒకే ఎన్నికల బిల్లు'ను డిసెంబర్ 12న కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిసిందే
- జమిలీ ఎన్నికల ఆలోచన చరిత్రాత్మకమని ప్రభుత్వం చెబుతోంది.

# వాడీవేడిగా అసెంబ్లీ సమావేశాలు

- ప్రభుత్వంపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చిన విపక్షం
- అటు మండలిలోనూ సేమ్ సీన్
- ఆర్బీఐ నివేదికను చూపిస్తున్న బీఆర్ఎస్
- బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెడ్డపేరు





హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 9న ప్రారంభమయ్యాయి. ఆ రోజు తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించిన ప్రకటన చేసిన తర్వాత సమావేశాలు వాయిదా పడ్డాయి. ఇన్ని రోజుల వాయిదా తర్వాత ఇవాళ పునఃప్రారంభమయ్యాయి. ప్రారంభమైన క్షణం నుంచే సభ హాట్ హాట్ మారిపోయింది. అధికార విపక్షాల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరుగుతున్నాయి. ఇటు అసెంబ్లీ, అటు మండలిలో పోటాపోటీగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. రాష్ట్రంలోని అప్పులు ఆదాయాలపై ప్రభుత్వం తప్పుడు సమాచారం ప్రజలకు చేర వేస్తోందని ఆరోపించిన బీఆర్ఎస్ ప్రివిలేజ్ నోటీస్ ఇచ్చింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా శాసనసభలో ప్రివిలేజ్ మోషన్ పెట్టేందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ అనుమతి కోరారు బిఅర్ఎస్ ఎమ్మెల్యేలు. తెలంగాణ శాసనసభ నియమావళిలోని 168 (1) నిబంధన ప్రకారం నోటీసు ఇస్తున్నట్టు పేర్కొన్నారు. తెలంగాణలో అప్పులపైన సభను, ప్రజలను తప్పుదోవ పట్టించిన ప్రభుత్వంపైన ప్రివిలేజ్ మోషన్ కు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అర్బిఅర్ఐ నివేధికలో తెలంగాణ అప్పులు కేవలం 3.89 లక్షల కోట్లు అని చెప్పిన ప్రభుత్వం మాత్రం



### దేశంలో మురుగునీటిపై

## సంచలన నివేదిక

- త్వరలో పెను ముప్పు
- థింక్ ట్యాంక్ సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ నివేదిక
- వ్యర్థ జలాలన్నింటినీ శుద్ధి చేసి తిరిగి వాడితే దేశ పౌరుల నీటి సమస్యను తగ్గించవచ్చు
- దేశంలో ఉత్పత్తి అయ్యే పౌర వ్యర్థ జలాల్లో 28 శాతం మాత్రమే శుద్ధి చేయబడుతున్నాయని రిపోర్ట్
- మిగిలినవి నేరుగా కాలువలు, సరస్సులు, భూమిలోకి ప్రవహిస్తాయి



### శ్రీలంకకు లిక్విడ్

## న్యాచురల్ గ్యాస్

- ప్రధాని నరేంద్రమోదీ ప్రకటన
- రెండు దేశాల మధ్య ఉన్న రక్షణ, ఇంధన, వాణిజ్య సంబంధాలను భవిష్యత్ దృష్టికోణంలో మరింత బలోపేతం చేసుకోవాలి
- త్వరలోనే రక్షణ సహకార ఒప్పందాన్ని కూడా కుదుర్చుకోవాలి
- రక్షణ సహకార ఒప్పందాన్ని త్వరలో ఖరారు చేసుకోవాలి
- ఎలక్ట్రిసిటీ కనెక్టివిటీ, మల్టీ-ప్రొడక్ట్ పెట్రోల్ పైప్‌లైన్‌లను ఏర్పాటుచేసి ఇంధన సంబంధాలను కూడా పెంచుకోవాలని సమావేశంలో చర్చించారు.

# మీరు ఎన్ని రోజులు చెప్తే అన్ని రోజులు నిర్వహించాలా





- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ రంగం పడిపోలేదు
- నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- హైడ్రాపై మొదట్లో తప్పుడు ప్రచారం జరిగింది
- కాంగ్రెస్ ఏడాది పాలనా కాలంపై ప్రజల్లో ఎలాంటి వ్యతిరేకత లేదు

హైదరాబాద్

ప్రతిపక్షాలు ప్రచారం చేసినట్లు హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ రంగం పడిపోలేదని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. హైదరాబాద్- బెంగుళూరుకు ఇన్వెస్టర్లు వస్తున్నారని మంత్రి వెల్లడించారు. హైడ్రాపై మొదట్లో తప్పుడు ప్రచారం జరిగిందని, అందువల్లే ప్రజలు ఆందోళనకు గురయ్యారని మంత్రి చెప్పారు. ప్రస్తుతం హైడ్రా భయం ప్రజల్లో లేదని, ప్రతిపక్షాలు చేసిన ఆరోపణల్లో నిజం లేదని ఇప్పుడు తేలిందని పొంగులేటి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అప్పులపై మాజీ మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు నిజాలు తెలుసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హితబోధ చేశారు. ప్రస్తుతం రాష్ట్ర అప్పులు రూ.7.20 లక్షల కోట్లు ఉన్నాయని మంత్రి వెల్లడించారు.

తెలంగాణ సేన

# సంపాదకీయం

## విధానాలలో మరింత సాహసం కావాలి!

ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు బడ్జెట్ పరిమితులను దృష్టిలో ఉంచుకోకుండా గెలుపే లక్ష్యంగా అంతులేని హామీలు ఇవ్వడం, ప్రజలు వాటిని విశ్వసించి ఓట్లేస్తే, గెలిచి అధికారం చేపట్టాక వాటిని అరకొరగా అమలు చేయడం, కొన్ని హామీలనైతే అసలే పట్టించుకోకపోవడం గత నాలుగు దశాబ్దాలుగా ఆనవాయితీ కొనసాగుతున్నది. గత నిరంకుశ పాలకులపై, వారి విధానాలపై, ఎన్నికల హామీల ఉల్లంఘనపై ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి ఎన్నో విమర్శలు చేశారు. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ భాషలో మాట్లాడితే, రేవంత్ కూడా అదే భాషలో సమాధానం చెప్పేవారు. తొమ్మిదిన్నరేళ్ల కేసీఆర్ పాలనపై విముఖతతో ఉన్న సాధారణ ప్రజలు నాటి రేవంత్ దూకుడును, ఆయన భాషను హర్షించి ఉండవచ్చు. కానీ అధికారం చేపట్టాక కూడా రేవంత్ భాషలో పెద్దగా మార్పు లేదు. అదే దూకుడును కొనసాగిస్తున్నారు. ఇచ్చిన హామీల అమలులో గత ప్రభుత్వానికి భిన్నంగా వ్యవహరిస్తేనే ప్రజలు ఇలాంటి దూకుడును హర్షిస్తారు. లేదంటే విముఖత ప్రదర్శిస్తారు. "మూసీ పునరుజ్జీవనం లాంటి అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డొస్తే, ఎవరినైనా బుల్డోజర్‌లతో తొక్కేస్తాం" అని ఇటీవల ముఖ్యమంత్రి హెచ్చరించారు. నిజానికి ఈ బుల్డోజర్ భాష బీజేపీ నాయకులది. బుల్డోజర్ ఆచరణ కూడా బీజేపీ ప్రభుత్వాలదే. ఈ భాషను, చర్యలను ఇటీవల సుప్రీంకోర్టు తప్పుపట్టింది కూడా. రేవంత్ అదే భాషనూ, చర్యలనూ అరువు తెచ్చుకోవడం అంటే, బీజేపీ నిరంకుశ భావజాలాన్ని అరువు తెచ్చుకోవడమే. తెలంగాణలో ప్రజలు సంతోషంగా, సుభిక్షంగా ఉండాలనే రాజకీయ చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకీ, ముఖ్యమంత్రికీ ఉంటే ఈ బుల్డోజర్ భావజాలానికి గురికాకుండా కొన్ని రంగాలలో రొటీన్‌కు భిన్నంగా స్పష్టమైన విధానాలను రూపొందించాలి. వాటిని ధైర్యంగా ప్రకటించి అమలు చేసే సాహసాన్ని ప్రదర్శించాలి. ముఖ్యంగా ప్రజాస్వామిక పాలనా స్ఫూర్తికి భిన్నమైన పోకడలను ప్రభుత్వం సవరించుకోవాలి. దామగుండం, మూసీ, లగచర్ల, దిలావర్‌పూర్ లాంటి ఘటనలు ముందుకు వచ్చినప్పుడు ప్రభుత్వం వెంటనే ఆయా ప్రజల ఆందోళనలపై "రాజకీయ ప్రేరేపితం" అన్న ముద్ర వేయటం, పోలీసు బలగాలతో ఆ అసంతృప్తిని అణచివేయాలని చూడటం తగని పని. ప్రజలతో, ప్రజా సంఘాలతో, పౌర సమాజ ప్రతినిధులతో చర్చల ద్వారా, ప్రజల సమస్యల పరిష్కారానికి పూనుకోవాలి. ఆ ప్రక్రియను ముందుకు తీసుకువెళ్ళడానికి ఒక శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. తక్షణం ముందుకు వచ్చిన సమస్యను ఏదో ఒక హామీ ఇచ్చి మభ్యపెట్టి, కాలం దాటేయాలని చూడకుండా, ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధించడానికి చర్చలు కొనసాగించాలి. దిలావర్‌పూర్‌లో ప్రజల డిమాండ్ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇథనాల్ పరిశ్రమ నిర్మాణాన్ని ఆపేసింది. కానీ మహిళలతో సహా, అక్కడ పోరాడిన ప్రజలపై అక్రమ కేసులు పెడుతున్నది. ఈ ధోరణి అక్కడి ప్రజలకు సరైన సూచనలు ఇవ్వదు. ప్రజా భవన్‌లో వారానికి రెండుసార్లు రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ప్రజావాణిని మరింత బలోపేతం చేయాలి. గ్రామ, మండల, జిల్లా స్థాయి నుండీ ప్రజలు తమ నిత్య జీవిత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చినప్పుడు వాటిని స్థానికంగానే వేగంగా పరిష్కరించే ప్రయత్నం చేయాలి. ఇందుకుగాను ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా పౌర సేవల చట్టాన్ని ఆమోదించి అమలు చేయాలి. ప్రజల ఫిర్యాదులకు రాష్ట్ర స్థాయిలో టోల్ ఫ్రీ నంబర్‌ను వెంటనే ప్రారంభించాలి. రేవంత్‌రెడ్డి పాలన రెండవ సంవత్సరంలో ప్రవేశించింది. గతంలో హామీ ఇచ్చి అమలు చేయని అంశం ఒకటి ప్రజలకు ఇంకా జ్ఞాపకం ఉంది%–% అదే ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత. ఈ డిసెంబర్ 9 నుంచి మొదలైన అసెంబ్లీ సమావేశాలలో ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించి, వాటిని అమలు చేయడానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి బడ్జెట్ కేటాయింపులు చేసి అమలు చేయాలి. అలాగే వివిధ వర్గాల శ్రేయస్సు దిశగా విస్పష్ట విధాన ప్రకటనలు చేయాల్సిన అంశాలు మరెన్నో ఉన్నాయి. ఎన్నికల మేనిఫెస్టోలో పేద మధ్యతరగతి ప్రజలకు, రైతులకు, కార్మికులకు, ముఖ్యంగా అసంఘటిత కార్మికులకు, దళితులకు, ఆదివాసీలకు, వెనుకబడిన వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి బడ్జెట్ కేటాయింపులు చేసి అమలు చేయాలి. అందుకు అవసరమైన విధాన ప్రకటనలను ప్రభుత్వం ఈ అసెంబ్లీ సమావేశాలలో చేయాలి. ప్రజలకు హామీ ఇచ్చిన విధంగా ఈ ఆర్థిక సంవత్సరంలోనే, ఎస్సీ, ఎస్టీ, బీసీ సబ్‌ప్లాన్, ముస్లిం డిక్లరేషన్‌ల అమలు ప్రారంభిస్తామని స్పష్టంగా ప్రకటించాలి. వ్యవసాయ రంగంలో సమగ్ర వ్యవసాయ విధానం, శాస్త్రీయ పంటల ప్రణాళిక, సేంద్రియ వ్యవసాయ విధానం రూపకల్పనకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి, 2025 ఖరీఫ్ నుండీ వాటిని అమలులోకి తీసుకువస్తామని ప్రభుత్వం ప్రకటించాలి. వానాకాలం, యాసంగి సీజన్‌లలో కేవలం వరిని ప్రోత్సహించడం కాకుండా, పప్పు ధాన్యాలను, నూనె గింజలను, చిరు ధాన్యాలను, కూరగాయలను ప్రోత్సహిస్తామని, స్పష్టంగా అసెంబ్లీలో ప్రకటించాలి. ఎగుమతి ఆధారిత, సాగు నీరు ఎక్కువ అవసరమయ్యే పంటలను కాకుండా, రాష్ట్రానికి అవసరమయ్యే అన్ని పంటలను ప్రోత్సహిస్తామని కూడా ప్రభుత్వం ప్రకటన చేయాలి. బడ్జెట్‌లో విలువైన నిధులను, రాష్ట్రంలో ఖరీదైన నీళ్ళను ఉపయోగించి వరి లాంటి పంటలను పండించి, వాటిని ఎగుమతి చేయడం అర్థం లేని పనిగా ప్రభుత్వం గుర్తించాలి.ఒక సర్వే నంబర్‌లో ఎవరు సాగు చేస్తే వారికి మాత్రమే %–% అంటే నిజమైన సాగుదారులకు మాత్రమే ప్రభుత్వ పథకాల సాయం అందుతుందని, 2011 చట్టాన్ని అమలు చేసి, కౌలు రైతులను గుర్తిస్తామని, వారి వ్యవసాయానికి కూడా సహకారం అందిస్తామని స్పష్టంగా ఈ అసెంబ్లీ సమావేశాలలో విధాన ప్రకటన చేయాలి. ఇందుకోసం భూమి యజమానులు సహా, అన్ని రాజకీయ పార్టీలను ఒప్పించడానికి ప్రభుత్వమే పూనుకుంటుందని కూడా ప్రకటించాలి.ల రాష్ట్రంలో పారిశ్రామికీకరణ అవసరమే కానీ, గత ప్రభుత్వం రాష్ట్రంలో కాలుష్యకారక ఫార్మా, ఇథనాల్, ఇతర పరిశ్రమలకు ఇచ్చిన అనుమతులను రద్దు చేస్తామని రవంత్ ప్రభుత్వం అసెంబ్లీలో స్పష్టంగా ప్రకటించాలి. కేంద్రం అనుమతులు ఇచ్చినా సరే రాష్ట్ర ప్రభుత్వానికి ఉండే అధికారాలను ఉపయోగించుకుని, తాము రాష్ట్రాన్ని, రాష్ట్ర పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రాధాన్యత ఇస్తామని కూడా ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి స్పష్టం చేయాలి. దళితుల, వెనుకబడిన వర్గాల చేతుల్లో ఉన్న అసైన్డ్ భూములను, రైతుల చేతుల్లో ఉన్న ఇతర భూములను అభివృద్ధి పేరుతో, పరిశ్రమల పేరుతో, భూసేకరణ, ల్యాండ్ పూలింగ్ పేరుతో లాక్కోబోమని కూడా ఈ అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి. పరిశ్రమల ఏర్పాటు కోసం, ఇతర అభివృద్ధి ప్రాజెక్టుల కోసం భూమి అవసరమైనప్పుడు, భూమి సేకరణ పేరుతో రైతుల నుంచి తక్కువ పరిహారం చెల్లించి భూమి గుంజుకోవడం ఆపాలి. ఆయా పారిశ్రామికవేత్తలను, పరిశ్రమకు అవసరమైన భూములను, రైతుల నుండీ మార్కెట్ ధరకు నేరుగా కొనుక్కోమని ప్రోత్సహించాలి. లేదా పరిశ్రమల ఏర్పాటుకు భూమి అవసరమైన మేరకు రైతులను ఒప్పించి భూమిని లీజుకు తీసుకోమని ఆయా పరిశ్రమల యాజమానులను ప్రోత్సహించాలి. ఆ భూమిలో ఏర్పడే కంపెనీలలో, సంస్థలలో రైతులకు భూమి విలువకు అనుగుణంగా తగిన వాటాలు ఇచ్చేలా యాజమానులను ఒప్పించాలి.

# మిత్ర వైరుధ్యాలు - శత్రు వైరుధ్యాలు - వాటి పర్యవసానాలు

బౌద్దులు, అంబేద్కరిస్ట్ లు, కమ్యూనిస్టులు, మానవతా వాదులు, హేతువాదులు, ప్రజాస్వామ్య వాదులు, హక్కుల కార్యకర్తలు, రాజ్యాంగ పరిరక్షకులు ఈ ఎనిమిది విభాగాలకు సంబంధించిన ప్రవంతులు, వారి సిద్ధాంతాలు పరస్పరం శత్రుపూరిత మైనవి కావు. పై సిద్ధాంతాలకు సంబంధించిన కొన్ని సంస్థలు తమను తాము శత్రు పూరిత సంస్థలుగా భావించుకుని పరస్పరం విమర్శలు, విద్వేషాలు చిమ్ముకుంటూ ఉంటారు. దాని వల్ల అందరూ నష్ట పోతూ ఉంటారు. అందరూ బలహీనమై చెడి పోతుంటారు – ఇలాంటి చర్యల వల్ల మనువాద శక్తులు బాగా బలం పుంజుకుంటూ ఉంటాయి. పైన చెప్పిన ప్రవంతుల మధ్య సామాజిక అవగాహనలో– ఆచరణలో అనేక విభేదాలు, వైరుధ్యాలు ఉండ వచ్చు – అయినప్పటికీ వారి మధ్య ఉన్న విభేదాలు మిత్ర వైరుధ్యానికి సంబంధించినవే తప్ప, శత్రు వైరుధ్యానికి సంబంధించినవి కావు. ఇంతకు ముందు చెప్పిన ప్రవంతులన్నీ సామాజికంగా మౌలిక మార్పును కోరుకుంటాయి. అంటే... ఈ ప్రవంతులు కుల రహిత, వర్గ రహిత, సర్వ జన శ్రేయోదాయక సమాజాన్ని కోరుకుంటాయి. అందుచేత ఈ ప్రవంతులను ప్రగతిశీల ప్రవంతులుగా గుర్తించాలి!ఇక్కడ ముఖ్యంగా గమనించ వలసిన విషయం ఏమిటంటే ఈ ప్రగతిశీల ప్రవంతులు అన్నీ మనువాదుల వర్ణ ధర్మాలను ఖండిస్తాయి – అలాగే మనువాద శక్తులు ఈ ప్రగతిశీల ప్రవంతులను ఖండిస్తాయి. ఇప్పటి వరకు మన సమాజంలో జరుగుతున్న చాలా అవాంఛనీయ పరిస్థితి ఏమిటంటే... పైన చెప్పిన ప్రగతిశీల ప్రవంతుల మధ్య నెలకొనే విభేదాలను శత్రు వైరుధ్యాలుగా భావించి, పరస్పరం విద్వేషాలు చిమ్ముకోవటం జరుగుతూ వస్తుంది. ఆ విధంగా మిత్రుల మధ్య ఉన్న విభేదాలను మిత్ర వైరుధ్యాలుగా కాక, శత్రు వైరుధ్యాలుగా చూసిన దాని దుష్ఫలితమే, ఈనాడు మాల – మాదిగల మధ్య కొనసాగుతున్న విద్వేషాలకు మూల కారణం – పీడిత సమూహాల మధ్య కొనసాగుతున్న ఈ విద్వేషాలు, మనువాదులు బలం పుంజు కోవడానికే కాక, వారి రాజకీయ విజయాలకు కూడా బాగా దోహద పడుతున్నాయి. అలాగే దీర్ఘకాలంగా నీల్ శక్తులకు – లాల్ శక్తులకు మధ్య కొనసాగుతున్న విభేదాలు శత్రు వైరుధ్యాలుగా మార్చ బడిన ఫలితంగా ఈ దేశం, దేశ ప్రజలు చాలా నష్ట పోవలసి వచ్చింది – వాస్తవంగా వీరి మధ్య ఉన్న విభేదాలు మిత్ర వైరుధ్యానికి సంబంధించినవే తప్ప, శత్రు వైరుధ్యానికి సంబంధించినవి కావు – వీరికి మనువాద శక్తులకు మధ్య ఉన్న వైరుధ్యాలు మాత్రం ఖచ్చితంగా శత్రు వైరుధ్యాలే! మనువాద వ్యతిరేక ప్రవంతులు అన్నింటికీ బౌద్ధం తల్లి వంటిది. ఎందుకంటే ఈ ప్రగతిశీల ప్రవంతులు అన్నింటి కంటే ముందుగా, చాలా ప్రాచీన కాలం నుంచి బౌద్ధం మనువాదుల వర్ణ ధర్మాలను నిరసిస్తూ వస్తుంది – బౌద్ధంలో వర్ణాలకు, కులాలకు అసలు ఏ మాత్రం ప్రాధాన్యత లేదు – ప్రాధాన్యత అంతా శీల సమాధి ప్రజ్ఞలకు మాత్రమే ఉంది ఒక వ్యవస్థీకృత ధర్మంగా నేల నాలుగు చెరగులా విస్తరించి, మనువాదాన్ని మట్టి కరిపించిన ధర్మం భారత దేశంలో ఏదైనా ఉంది అంటే... అది బౌద్ధ ధర్మమే అని చెప్పాలి! ఇక్కడ ప్రధానంగా అర్థం చేసుకో వలసిన విషయం ఏమిటంటే! మిత్ర వైరుధ్యాలను మిత్ర వైరుధ్యాలుగానే చూడాలి – శత్రు వైరుధ్యాలను శత్రు వైరుధ్యాలుగానే చూడాలి. ఇటీవలి కాలంలో తమను బహుజన కులాలకు నాయకులుగా చెప్పుకునే కొంత మంది మేధావులు, మిత్రుల మధ్య విద్వేషాలు బాగా రేకెత్తించటం – మనువాద పాలకులతో చెట్ట పట్టాలేసుకుని తిరగటం చూస్తూనే ఉన్నాం. మిత్రుల మధ్య, మిత్ర ప్రవంతుల మధ్య అభిప్రాయ భేదాలు సహజంగా ఉంటాయి – ఆ అభిప్రాయ భేదాలను శత్రు వైరుధ్యాలుగా మార్చుకోవటం చాలా పెద్ద తప్పు – మన సమాజంలో చాలా కాలం నుంచి జరుగుతున్నది ఇదే! భారత సమాజంలో ఉన్న అనేక వైరుధ్యాలను శాస్త్రీయంగా అర్థం చేసుకుని, మిత్ర బలగాలను పెంపు చేసుకుంటూ, ప్రధాన శత్రువు బలాన్ని, బలగాలను తగ్గించ గలిగే వ్యూహాన్ని ఆచరణలో చక్కగా అమలు చేయగలిగిన నాయకత్వం మాత్రమే, ఈ దేశంలో మౌలికమైన మార్పును సాధించ గలదు. అట్లా సామాజిక వైరుధ్యాలను చక్కగా అర్థం చేసుకోలేని నాయకులు పీడిత కులాలను ఒకరిపై మరొకరిని రెచ్చగొడతూ, ఉసి గొలుపుతూ ఒక




ముఠా నాయకులుగా మిగిలి పోతారు – వీళ్లు భారతదేశ పీడిత ప్రజల ఆకాంక్షలైన కుల రహిత, వర్గ రహిత, సర్వ జన శ్రేయోదాయకమైన సమాజాన్ని స్థాపించడానికి కావలసిన రాజ్యాధికారం ఎప్పటికీ సాధించ లేరు. అసలు సాధారణంగానే ధనాఢ్య పాలక వర్గాలు, వర్ణ ధర్మాల మనువాద శక్తులు పీడిత ప్రజలను ఐక్యం కాకుండా చేయ వలసినదంతా చేస్తారు – అలాంటిది తమ పీడిత వర్గాలను ఏకం చేయ వలసిన బహుజన నాయకులు, తమ ప్రజలను తామే విడగొడుతూ, ఒకరిపై మరొకరిని రెచ్చగొడతూ ఉంటే మనువాద శక్తులు ఎంత సంతోషిస్తాయో చెప్పలేము. పీడిత సమూహాలను ఏదో ఒక నెపంతో విడగొట్టటం గొప్ప కాదు, గొప్ప నాయకత్వ లక్షణం అంత కన్నా కాదు – వారిని సమైక్య పరచి, ఏక తాటిపై నడిపించటమే అసలైన గొప్ప తనం, గొప్ప నాయకత్వానికి నిదర్శనం. కలిసి ఉంటే బలపడతాం, లక్ష్యాన్ని సాధిస్తాం – విడిపోతే బలహీన పడతాం, ఎందుకూ పనికి రాకుండా చెడి పోతాం – ఐకమత్యమే మహా బలం, ఐకమత్యంతో సాధించ లేనిది ఏదీ లేదు.

మైత్రితో

మీజి కృష్ణార్జునరావు, మానవ వికాస మండలి


# సామాన్యుల ప్రాణాలు తృణప్రాయమా.?

**ఉన్నోళ్లకు చిన్న దెబ్బ తాకితేనే ఉలిక్కిపడుడేందుకు ?**
**సినిమా నటులు, హీరోలంటే అంత పిచ్చి జనానికి పనికిరాదు.**
**చేతులు కాలినాక ఆకులు పడితే ప్రయోజనం ఏమిటి?**
**పుష్ప2 తొక్కిసలాటతో గుణపాఠం రావాలి మరి!!!**

వ్యక్తిగత సామాజిక ప్రయోజనాలను అందరము కాంక్షిస్తాము అందులో తప్పులేదు కానీ సమాజానికి ఏ రకంగా కూడా ఉపయోగపడని ఆడంబర కార్యక్రమాలను ప్రభుత్వాలు సమర్థించడం, ప్రోత్సహించడం, కానుకలు ఇవ్వడంతోపాటు ప్రజలు కూడా గుడ్డి విశ్వాసంతో వెంటపడి తమ ప్రాణాలనే పోగొట్టుకుంటున్న సందర్భాలను గమనించినప్పుడు కొండను తవ్వి ఎలుకను తీసినట్లుగా ఉంటుంది. క్రికెట్ ఇతర ఆటలు జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలలో తా మ్ర ము రజతం వంటి పథకాలు వచ్చిన వారికి కూడా ఘన స్వాగతాలు పలికి సెంచరీలు చేసిన వారిని ఊరేగించి అతి చేస్తున్నాము. సకల సమస్యలను పరిష్కరించడానికి, పేదరికం నిర్మూలించడానికి, అనారోగ్యము నుండి ఆరోగ్య భారతాన్ని నిర్మించడానికి చేసిన గొప్ప పని లాగా వారికి ఇళ్ల స్థలాలు కోట్లాది రూపాయలు ఇవ్వడంతో పాటు అక్రమ సంపాదనను కూడా ప్రోత్సహించిన సందర్భాలు అనేకం. ఇది ఏ రకంగా కూడా వాంచ నియం కాదు. ఇప్పటికీ 20 శాతం పేదరికంలో కొట్టుమిట్టాడుతూ ఉంటే సంపద కొద్దిమంది చేతుల్లోనే పోగుపడి వలస కార్మికులుగా ఉపాధి లేకుండా వీధి బతుకులు బతుకుతున్న కోట్లాది శ్రమజీవుల గురించి పట్టించుకోని పాలకవర్గాలు క్రీడలతోపాటు సినిమా రంగాలలో ఉన్న వారిని మాత్రం ఆకాశానికి ఎత్తడం అంటే ఈ దేశంలో సమన్యాయ పాలన రాజ్యాంగంలో రాసుకున్న ఆచరణలో లేదు అని చెప్పక తప్పదు. చట్టం ముందు అందరూ సమానులే పదవులు అర్హతలు ఉద్యోగాలు చదువులు సంపదలతో సంబంధం లేదు అనేది సమన్యాయ పాలన కానీ సంపన్నులకు ఒక న్యాయం సామాన్యులకు మరొక న్యాయం ఒకవైపు కొనసాగుతూ ఉంటే సంపన్నులకు అనుకూలంగా తీర్పులు వచ్చిన సందర్భాలు సామాన్యులు సంవత్సరాల తరబడిగా విచారణ ఖైదీలుగా జైలలో మగ్గుతున్నటువంటి ఆనవాళ్లను మనం చూసినప్పుడు ఈ ఆరోపణ నిజం కాదు అని ఎవరైనా చెప్పగలరా? పేదలు ప్రమాదాలలో పాలకవర్గాల చేతిలో పెట్టుబడుదారి వర్గం ఇతర క్రీడలు సినిమా రంగాల సమావేశాలు ఊరేగింపులు సినిమా ప్రదర్శనల తొక్కిశలాటలో ఎందరు చనిపోయిన ప్రభుత్వాలకు మిగతా వర్గాలకు ఏమీ పట్టదు.కానీ ఆ నేరాలకు బాధ్యులైన సంపన్నులు జైలుకెళ్లిన, అవమానించబడిన,ప్రశ్నించబడిన చట్టంతోపాటు అందరూ కూడా సలాం చేసేటటువంటి దుస్థితి ఇప్పటికీ కొనసాగడాన్ని ఎక్కడికక్కడ ఖండించవలసిన అవసరం ఎంతగానో ఉన్నది. పుష్ప టు ప్రదర్శన తొక్కిసలాట రేవతి మృతి తదనంతర పరిణామాలు: సినిమా నిర్మాణంలో, కథనంలో సమాజ ఉపయోగకరమైనటువంటి అంశాలు ఏవి లేకపోయినా ప్రభుత్వానికి అంతగా పట్టు లేకపోవడం చూసి చూడనట్లు ఊరుకోవడం ఖర్చులు ఎక్కువైనయంటే ధరలు పెంచుకోవడానికి కూడా అనుమతించడం వంటి అంశాల వల్ల ప్రభుత్వము దారి తప్పుతున్నది అని చెప్పవచ్చు. హీరోలు నటులు తీసుకునే పారితోషం కం గణనీయంగా పెంచి భారీ బడ్జెట్ సినిమా అని నమ్మబలికి ధరలు పెంచుకోవడానికి అనుమతి కోరి ఆ రకంగా ఆ భారీ సొమ్మును ప్రజల నుండి పీల్చి పిప్పి చేస్తూ రాబట్టే ప్రయత్నంలో బెనిఫిట్ షోలను నిర్వహించి జనాన్ని పిచ్చివాళ్లను చేసి ఎంతోమంది మృత్యువాత పడుతున్న సందర్భాలు సినిమా రంగంలోనూ క్రీడారంగంలో ముఖ్యంగా క్రికెట్ రంగంలో మనం చూడవచ్చు. 4 డిసెంబర్ 2024 వ తేదీన హైదరాబాదులోని సంధ్య థియేటర్ దగ్గర పుష్పటు సినిమా ప్రదర్శన సందర్భంగా వేలాదిమంది తొ క్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందడం సినిమా హీరో అల్లు అర్జున్ రావడంతో చెలరేగినటువంటి జన సమర్థం కారణంగా ఇది జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతూ ఉంటే సమాచారం లేదని పోలీసులు బందోబస్తుకు సమాచారం ఇచ్చిన పట్టించుకోలేదని నిర్వాహకలు చెబుతున్న సందర్భంలో ఏ నేరము చేయనటువంటి ఏమి ఆశించినటువంటి సినిమాపై ప్రేమలు పెంచుకున్న కారణంగా స్త్రీ బలిగావడం మాత్రం అందరిని కలవరపరిచే సమస్య. గత సంవత్సరం ప్రపంచ కప్ సాధించిన సందర్భంలో భారత క్రికెట్ టీం ఢిల్లీలో ప్రధానిని కలిసి ఆ తర్వాత బొంబాయి సముద్ర ఒడ్డు మీదుగా భారీ ఊరేగింపుతో స్టేడియంలో సభ జరిపినప్పుడు సముద్రంలో పడి మృత్యువాత పడే అవకాశం పెద్ద మొత్తంలో ఉన్నట్లు అందరూ భయపడిన విషయం తెలిసిందే. ఇలాంటి సందర్భాలను కల్పించి ప్రజలను రెచ్చగొట్టి పిచ్చివాళ్లుగా మార్చి సొమ్ము చేసుకుంటూ ఉంటే ప్రభుత్వాలు మాత్రం రాజ్యాంగంలో ఎక్కడా లేనటువంటి ఈ దుర్మార్గపు నీతిని, ఆ వర్గాలకు స్వేచ్ఛను ఎవరు కల్పించినారో చూడకుండా గుడ్డిగా నమ్మబలకడం అంటే తమ సామాజిక బాధ్యతను విస్మరించడమే. శాస్త్ర సాంకేతిక సామాజిక రంగాలలో పనిచేస్తున్న వారిని ప్రోత్సహించినటువంటి సందర్భాలు బహు తక్కువ ఉంటే కొత్త కొత్త అన్వేషణలు సామాజిక సిద్ధాంతాల ప్రతిపాదనతో సమాజానికి ఉపయోగపడే కృషి చేసినటువంటి ఈ రంగాల ప్రముఖులకు ప్రభుత్వం నుండి ఏ రకమైనటువంటి ప్రోత్సాహం, బిరుదులు, పురస్కారాలు, ఆర్థిక సహకారం అంత పెద్దగా ఉండదు కానీ ఎవరికి పట్టని దేశానికి ఉపయోగపడని ప్రజాప్రయోజనంతో సంబంధంలేని ఈ రంగాలలో పనిచేసిన వాళ్లకు మాత్రం భారతరత్నలు ఇవ్వడం, పద్మశ్రీ పురస్కారాలతో పాటు అర్జున్ అవార్డులను ప్రధానం చేసి అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టడం అంటే ఏ ప్రయోజనం కోసం ఏ స్వార్థం కోసమో ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది. అంతవరకు క్రీడా రంగానికి లేనటువంటి భారతరత్న సచిన్ టెండూల్కర్ కు ఇవ్వడానికి రాజ్యాంగాన్ని మార్చి ఇచ్చినటువంటి సందర్భాన్ని గుర్తు చేసుకుంటే పాలకులకు కూడా కావలసినది పెట్టుబడుదారులు సంపన్నులు బడా పారిశ్రామికవేత్తల ప్రోత్సాహమే తప్ప పేద వర్గాల గురించి నటువంటి పట్టింపు లేదు అని మనం ఎన్నో సందర్భాల ద్వారా అర్థం చేసుకోవచ్చు. సినిమా హీరో అల్లు అర్జున్ అరెస్ట్ ద్వారా నేర్చుకోవాల్సింది ఏమిటి ? తోకి సలాటలో మృతి చెందిన రేవతి భర్త ఫిర్యాదు చేయడంతో ప్రదర్శన బాధ్యులతోపాటు హీరో అల్లు అర్జున్ ని కూడా అరెస్టు చేయడం కిందిస్థాయి కోర్టులో హైకోర్టులో పిటిషన్లు వేయడం అదే రోజు సాయంత్రం ఐదు గంటల సుమారులో హైకోర్టు మధ్యంతర బేలు ఇవ్వడం చకచకా సాగిపోయింది 13 డిసెంబర్ 2024 రోజున. సాంకేతిక కారణాల వలన ఉత్తర్వులు జైలర్కు అందని కారణంగా తెల్లవారి వరకు జైల్లో ఉండవలసి వచ్చినప్పటికీ సుమారు 19 గంటల హైడ్రామా ప్రపంచాన్నే కదిలించడం ఆశ్చర్యకరం .కానీ చనిపోయిన రేవతి గురించి ఆలోచించకపోవడం శోచనీయం. న్యాయం ఏరకంగా అరెస్ట్ అయిన కుటుంబానికి అండగా ఉన్నదో జరిగిన సన్నివేశాన్ని చూసే అందరికీ అర్థం అవుతూనే ఉంటుంది. అప్పటికే 25 లక్షల రూపాయల పరిహారాన్ని ఆ కుటుంబానికి హీరో ప్రకటించి ఉన్నప్పటికీ చట్టం తన పని తాను చేసుకో పోతుంది అనే నె పముతో అరెస్టు జరిగిన తీరు అలావుంటే రాష్ట్ర బిజెపి టీఆర్ఎస్ నాయకులు జాతీయ అవార్డు పొందినటువంటి హీరోను అరెస్ట్ చేయడం రాష్ట్ర ప్రభుత్వ తప్పిదమని ఘాటుగా విమర్శిస్తే, కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పు పట్టడం ఏ రకంగా సమంజసమో వారికే తెలియాలి. , ఇదే సందర్భంలో ఢిల్లీలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చట్టం తన పని తాను చేసుకుందని అందరి పట్ల ఒకే రకంగా వ్యవహరిస్తుందని ప్రకటించడం మంచిదే కానీ అది నిరంతరం అన్ని వర్గాల పట్ల ఒకేలా కొనసాగాలని మాత్రం విశ్లేషకులు విమర్శకులు సూచిస్తున్నారు .సామాన్యుల జీవితాలు మృతి పట్ల సోయి లేని రాజకీయ పార్టీలు అరెస్టును ఖండించడం అంటే పెత్తందారి వర్గాలను ప్రోత్సహించడమే కదా! చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయడం ద్వారా నేరస్తులకు తగిన శిక్షణ విధించడం ద్వారా చట్టం ముందు అందరూ సమానులే అని రుజువు చేయవలసిన అవసరం మిగిలే ఉన్నది. ఇంతకు ఈ సినిమాలోని ప్రత్యేకత ఏమిటి... సమాజ హితాన్ని సాధించిపెట్టే దారిలో సాహిత్యం సినిమాలు ఉండాల్సిన అవసరం ఉంది కానీ దానికి భిన్నంగా అనేక సినిమాల లోపల కూడా కేవలం సమాజము ప్రజా జీవితంతో సంబంధంలేని కల్పిత కథలు, ప్రజా వ్యతిరేక అంశాలు, సంఘర్షణలు, వివాదాలకు తావిచ్చే కథలు చోటు చేసుకోవడం పైన అనేకమంది విమర్శకు దిగుతున్నారు .ఈ స్పృహ లేని, తందాన అంటే తానే తందాన అనే పద్ధతిలో కేవలం అనుకరణకు మాత్రమే పరిమితమైనటువంటి జనాన్ని ప్రలోభ పెట్టి ఇలాంటి సంఘటనలకు ముఖ్యంగా సినిమాలను క్రీడలను ప్రయోజనం లేనటువంటి షోలను ప్రోత్సహించడం పరిపాటిగా మారింది. ఆ క్రమంలోనే అనేక ప్రమాదాలు చోటు చేసుకోవడం తాత్కాలికంగా చర్చ జరిగినప్పటికీ ఆ తర్వాత మర్చిపోవడం ఇదే కొనసాగుతున్న తంతు. ఇక కథ అంశానికి వచ్చినప్పుడు ఎర్రచందనం దొంగలను అటవీ పోలీసు అధికారుల కల్లుగప్పి ఇతర దేశాలకు పంపించడం ద్వారా సొమ్ము చేసుకోవడం స్మగ్లింగ్కు పాల్పడడం అధికారులు ప్రజాప్రతినిధులను లోపర్చుకోవడం ద్వారా హీరోఇజం అనిపించుకోవడం ఈ సినిమాలో ఉన్నట్టు గూగుల్, సినిమా చూచిన వాళ్లద్వారా తెలుస్తుంది. ఈ రకంగా సమాజ హితాన్ని కాంక్షించని జాతికి ద్రోహం తలపెట్టే కథకు ఆధిపత్యం వహిస్తూ హీరోగా నటించడం నిజంగా హీరోయి జం అవుతుందా? ఈ దేశంలో ప్రజలే నిజమైన ప్రతినిధులు, ప్రజలే నిజమైన హీరోలు, ప్రభువులు. ఓట్లు వేయించుకోవడం ద్వారా అధికారానికి వచ్చిన ప్రజా ప్రతినిధులు ప్రజలను విస్మరించినట్లు సినిమాలు చూడడం ద్వారా ప్రజల నుండి కోట్లాది రూపాయలను జమ చేసి సొమ్ము చేసుకుని ప్రజలను గాలికి వదిలి తొక్కిసలాటలో చనిపోతే సానుభూతి చూపడం డబ్బులు కుమ్మరించడం ఇదేనా నిజమైన మానవత్వం? సమాజం ఆలోచించాలి. ఈ సంఘటన వంటి అనేక సంఘటనలు అనునిత్యం జరుగుతున్న గమనం నుండి ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ప్రభుత్వాలు తమ తమ తప్పిదాలను తప్పుడు అభిప్రాయాలను తప్పుడు ఆలోచనలు ఆచరణను సవరించుకోవడం ద్వారా ఇలాంటి దుష్ట సంస్కృతికి ముగింపు పలకాలి. ( ఈ వ్యాసకర్త సామాజిక రాజకీయ విశ్లేషకుడు అరసం రాష్ట్ర కమిటీ సభ్యుడు హుస్నాబాద్ జిల్లా సిద్దిపేట తెలంగాణ )

## "ఆధునిక అనాగరికుడు"

మారి పోతున్నావ్
ఓ మనిషి మరలి పోతున్నవ్
మృగ మానవ మూలాలకు చేరువవుతున్నావ్
కరుణ తగ్గిన హృదయ శిలపై
స్వార్థ ఉలితో జీవ శూన్యపు చరిత లిపిగా రాతియుగమైపు బుద్ధి పెరగని
వింత పశువులా రంకెలేస్తున్నావ్
బ్రతుకు గెలుపుకై నీతి మరచి సమర్థింపు శూలంతో నిధుల వేటలో నీచ
మనిషిగా నిన్ను నువ్వే ఓడిపోతున్నావ్
సంభ్రమంత సమాజంలో పలకరింపుల తీరమెరుగక
ఒంటరైన ఓటి నావలా
శోక సుడిలో మునిగిపోతున్నావ్
వంద ఏళ్ళ జీవ దాహంతో
ఆస్తులన్నీ వడిసి పడుతూ
అర్థాంతర అనర్థాలకు ఎండమావిల మాయమవుతున్నావ్
మనిషి మనుగడ విలువులన్నీ
నేటి రోజున హాస్యమంటూ
మూతపడబోయే మానవ పరిశ్రమలో
క్రొత్త యంత్రంగా
మారబోతున్నావ్
మారిపోతున్నావ్ ఓ మనిషి మరలి పొతున్నావ్
ఆధునిక అనాగరికుడిగా మిగలబోతున్నావ్.



– నేపా. సంతోష్ అచ్యుత్ కుమార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్,
కాళోజీ ప్రతిభా పురస్కార గ్రహీత.

# గాయత్రీ నగర్ లో అధికారులతో కలిసి పర్యటించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**- వరద ముంపు సమస్య నుంచి గాయత్రి నగర్ ప్రజలకు శాశ్వత పరిష్కారం..**





కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 16: వరద ముంపు సమస్య నుండి గాయత్రీ నగర్ ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపించనున్నట్లు మాజీమంత్రి, సనత్ నగర్ %మీూా% తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. సోమవారం అమీర్ పేట డివిజన్ లోని గాయత్రీ నగర్ అధికారులతో కలిసి పర్యటించారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో కాలనీలోని నాలా పొంగిపోయి ముంపుకు గురవుతుంది. దీంతో ఆయన మంత్రి హెూదాలో ఈ ప్రాంతంలో పర్యటించి సమస్య శాశ్వత పరిష్కారం కోసం 1.50 కోట్ల రూపాయలు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ నిధులతో 95 మీటర్ల మేర బాక్స్ డ్రైన్ నిర్మాణం చేపట్టాలని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి పనులను ప్రారంభించారు. అందులో 45 మీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. మిగిలిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు తలసాని శ్రీనివాస్ యాదవ్ గాయత్రీ నగర్ లో పర్యటించి పనుల పురోగతి పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను వెంటనే ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పనులు పూర్తయితే ఎన్నో సంవత్సరాలు గా ఉన్న ముంపు సమస్య నుండి కాలనీ శాశ్వత విముక్తి లభిస్తుందని చెప్పారు. అంతేకాకుండా నాలా ను కూడా పూర్తిస్థాయిలో శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వెంట వెంకటనారాయణ, % వాసుదేవరెడ్డి, సందీప్, జమీర్, టౌన్ ప్లానింగ్ %ూజూ% సయ్యద్, ఎలెక్ట్రికల్ మౌనిక, స్ట్రీట్ లైట్ సుష్మ, పార్టీ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, ప్రధాన కార్యదర్శి సంతోష్, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, సుమిత్ సింగ్, గోపిలాల్ చౌహాన్, గులాబ్ సింగ్, కాలనీ వాసులు వినోద్, బాసా లక్ష్మి, రాజేశ్వరి తదితరులు ఉన్నారు.

### ఆదేశాలతో చెత్త తరలింపు:

తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాలతో అధికారులు చెత్త కుప్పను వెనువెంటనే తరలించారు. వివరాల్లోకి వెళితే సోమవారం గాయత్రీ నగర్ లో డ్రైనేజీ పనుల పరిశీలన కోసం వచ్చిన తలసాని శ్రీనివాస్ యాదవ్ కు చెత్త కుప్ప కనిపించింది. దీంతో స్పందించిన ఆయన వెంటనే అక్కడే ఉన్న శానిటేషన్ అధికారులను ప్రశ్నించారు. వెంటనే చెత్తను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాలనీలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. %మీూా% ఆదేశాలతో వెంటనే చెత్త తొలగింపు చేపట్టారు. కాలనీ ప్రజలు %మీూా% కు కృతజ్ఞతలు తెలిపారు.

# అయాన్స్ భార్గవ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరం 7 ను ప్రారంభించిన

**- మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు**



రిపోర్టర్ కుర్మతి రమేష్ చౌటుప్పల్ డిసెంబర్ 16 :- తెలంగాణ సేన చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అయాన్స్ భార్గవ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరం 7 ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ. రక్త దానం చేసి ప్రాణ దాతలు కావాలని ప్రతిరోజూ రక్తం అవసరం ఉండి ఎంతోమంది ఇబ్బందులకు గురౌతున్నారని, తలసేమియా, గర్భిణులు, ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం కోసం పాట్లు పడుతున్నారన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ప్రతి రక్తపు బొట్టు విలువైనదని, ఏదైనా పునరుత్పత్తి చేసుకోవచ్చు గానీ రక్తాన్ని మాత్రం ఎవరో ఒకరు దానం చేయడం వల్లే పొందవచ్చన్నారు. రక్త దానంపై అపోహలు వీడాలన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, కౌన్సిలర్ ఎండి. బాబా షరీఫ్, కొయ్యడ సైదులు, షాదిఖాన చైర్మన్ ఎండి. కరీం, మాజీ సర్పంచి పాశం సంజయ్ బాబు, కంచరకుంట్ల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి పేదలకు ఇవ్వడంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైంది

**- నిర్మాణం పూర్తి అయి ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకి వెంటనే ప్రస్తుత ప్రభుత్వం పంపిణీ చేయాలి**
**- ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా జరగాలి**
**- అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి**
**- బహుజన్ సమాజ్ పార్టీ**



భద్రాచలం, తెలంగాణ సేన న్యూస్ : భద్రాచలం పట్టణ కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ కార్యాలయం లో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం భద్రాచలం నియోజకవర్గం లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా ఇన్చార్జ్ తడికల శివకుమార్ హాజరయ్యారు ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టి పేద ప్రజలకు ఇవ్వడంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు అందులో భాగంగానే భద్రాచలం పట్టణంలో నిర్మించాల్సిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు సగానికి పైగా నిర్మాణం పూర్తి చేయలేదని పూర్తి చేసి ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైనటువంటి వారిని గుర్తించి పంపిణీ చేయలేదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటికీ కూడా ఈ సమస్య ఇలాగే ఉందని ప్రజా ప్రభుత్వాన్ని చెప్పుకుంటున్న కాంగ్రెస్కు ఈ సమస్య ఎందుకు కనబడడం లేదని అన్నారు తక్షణమే నిర్మాణంలో ఆగిపోయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించాలని నిర్మించి ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లని తక్షణమే అర్హులైన నిరుపేదలను గుర్తించి పంపిణీ చేయాలని అన్నారు ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా జరగాలని రాజకీయాలకు అతీతంగా పైరవీలకు అతీతంగా లబ్ధిదారులను అర్హులను గుర్తించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, పార్టీ నియోజక వర్గ ఉపాధ్యక్షులు కుమ్మరి రాంబాబు గారు పార్టీ నియోజకవర్గ కోశాధికారి కొప్పుల నారాయణ, పార్టీ చర్ల మండల అధ్యక్షులు చల్లగుండ్ల సతీష్ చౌదరి, పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు పాయం ప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు జనగాం కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా ఇందిరమ్మ కమిటీ సర్వే



నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన పట్టణంలోని 13 వ వార్డులో నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకులి వార్డ్ ఆఫీసర్ అశోక్ మరియు కాట శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు శ్రీరామోజు రోజా రాణి, నెల్లుట్ల శివ కుమార్, కొల్లూరి రాజు, ముదురుకోల రజిత, శ్రీరామోజు సౌందర్య, దయ్యం మౌనిక తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వంలో అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**-కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్**



నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సారథ్యంలో అందించడమే లక్ష్యమని 19వ వార్డు కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్ అన్నారు.. లి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు సోమవారం నాడు 19వ వార్డుకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వేను స్థానిక కౌన్సిలర్ శ్రీమతి శ్రీ పెండెం లక్ష్మీరామానంద్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేయడం జరిగింది..లి ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లతో పాటు ఇందిరమ్మ సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తామని వారు మాట్లాడుతూ అన్నారు.. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ స్రవంతి, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకులు కాట ప్రభాకర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, కీసరి వెంకటేశ్వర్లు, కీసరి నరేందర్, కొండి రాజేష్, కొలువుల నాని, కొలువుల శివ, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

**- ఘనంగా శ్రేష్ట పుట్టినరోజు వేడుకలు**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహార పంపిణీ సోమవారం 4 వ సంవత్సరం 169వ రోజుకు చేరుకుంది,ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ సుధాకర్ ప్రతిభ దంపతుల మనుమరాలు శ్రేష్ట పుట్టినరోజు వేడుకలు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు లయన్ మల్లేశం గౌడ్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని లయన్ క్లబ్ సభ్యుల సహకారంతో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతిరోజు నిర్వహించే అల్పాహారం కార్యక్రమంలో, అమెరికాలో ఉంటున్న ప్రేమ్ సాగర్ నిహారిక కూతురు శ్రేష్ట పుట్టినరోజు సందర్భంగా లయన్ డాక్టర్ సుధాకర్ ప్రతిభ దంపతుల ఆధ్వర్యంలో అల్పాహారంతో పాటు అరటి పండ్లు బ్రెడ్ అందజేయడం జరిగిందని, లయన్ డాక్టర్ సుధాకర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వారి హాస్పిటల్ కి వచ్చే వారికి గత రెండు సంవత్సరాలుగా ప్రతిరోజు ఉదయం ఒక గంట పాటు ఉచిత డయాబెటిక్ నిర్వహిస్తూ, సమాజ సేవలో తన వంతు పాత్ర పోషిస్తున్నారని వారిని అభినందించారు, డాక్టర్ సుధాకర్ మనుమరాలు శ్రేష్టకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో లయన్ నేతి శ్రీనివాస్,లయన్ దొంతుల సత్యనారాయణ, కాసం రాము తదితరులు పాల్గొన్నారు

# అకస్మాత్తుగా ప్రభుత్వ హాస్పిటల్ తనిఖీ చేసి డాక్టర్స్ సమయ పాలన పాటించట్లేదని ఆగ్రహించిన...

**- మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు**



చౌటుప్పల్ రిపోర్టర్ కుర్మతి రమేష్ డిసెంబర్ 16 :- తెలంగాణ సేన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బంగారిగడ్డ సి.హెచ్.సి హాస్పిటల్ ఈ రోజు ఉదయం 9: 00 గంటల సమయానికి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అకస్మాత్తుగా హాస్పిటల్ తనిఖీ చేశారు వైద్యం సరిగ్గా అందట్లేదు అని అన్నారు. వైద్యుల మధ్య చిన్న చిన్న తగాదాల తోటి ఎవరికి వారు ఇష్టానుసారంగా ఉండడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారన్న ఆరోపణలతో ఈ రోజు హాస్పిటల్ ని సందర్శించడం జరిగినది. డాక్టర్స్ సమయ పాలన పాటించట్లేదని ఆగ్రహించారు ఏ డాక్టర్ కూడా ఉదయం 9:00 గంటలకు విధులకు హాజరు కాలేదు, రోగుల దగ్గరికి వెళ్లి వారిని అడిగితే వారి పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నది. రోగులు ఏదైతే ఆరోపిస్తున్నారో ఆ విధంగా సరైన వైద్య సేవలు అందడం లేదు, 200, గ్రామాలకి కూడలిగా మారి వస్తున్న రోగులు, చౌటుప్పల్ సి.హెచ్.సి హాస్పిటల్ హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉన్నటువంటి హాస్పిటల్ ప్రతి రోజు 250 నుంచి 300 మంది వైద్యం కోసం రావడం జరుగుతున్నది. సమయానికి డాక్టర్స్ ఉండకపోవడంతోటి అభాగ్యులైన రోగులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇక్కడ పబ్లిక్ దృశ్య రోగుల దృశ్య 100,పడకల హాస్పిటల్ ని నిర్మాణం చేసుకోవడం జరుగుతున్నది 03,04 నెలల్లో హాస్పిటల్ ని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొస్తామని తెలియజేస్తున్నాం ఈ పరిస్థితుల్లో ఉన్న హాస్పిటల్లో రోగులకు సమయానికి సేవలు అందకపోవడం బాధాకరమని అన్నారు. ఇక్కడ పదిమందికి పైగా వైద్యులు ఉన్నారు ఒకరు కూడా సమయానికి వైద్యం అందించట్లేదు రోజు ఇద్దరు ముగ్గురు డాక్టర్లు వస్తున్నారు. 200 నుంచి 300 పైగా రోగులు వస్తుండడంతోటి ఆ ఇద్దరు ముగ్గురు డాక్టర్లు వారికి ఏ విధంగా వైద్యం అందించాలని దిక్కుతోచని స్థితిలో ఉంటున్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో చర్చించి వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉన్నతాధికాలు సత్వర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని, సమన్వయ లోపాలు లేకుండా నివారించాలి. అధికారులలో భిన్నాభిప్రాయం ఉండడం తోటి రోగులకు ఇబ్బంది ఎదురవుతున్నది. ఈ సమస్య సరి చేయకుంటే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి. బాబా షరీఫ్, కుక్కల నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

# మంత్రివర్గ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి చోటు కల్పించాలి

**- తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దగొని మౌనిక రమేష్ గౌడ్**



తెలంగాణ సేన చౌటుప్పల్ మండలం డిసెంబర్:16 తెలంగాణ రాష్ట్రంలో త్వరలో చేపట్టబోయే క్యాబినెట్ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దగొని మౌనిక రమేష్ గౌడ్ కోరారు. మునుగోడు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే రాజగోపాల్ రెడ్డి గారికి మంత్రి పదవి ఇస్తే అభివృద్ధి చెందుతుందని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయగల సత్తా గల నాయకుడు అంటే రాజగోపాల్ రెడ్డి అని ఆమె అన్నారు. గతంలో ఎంపీగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా చేసిన అనుభవం ఉన్న మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి ని ఈ ప్రాంతాన్ని సేవ చేసేందుకు ప్రజలు గెలిపించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా కాంగ్రెస్ అధిష్టానం శ్రీమతి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆశీస్సులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో మంత్రివర్గ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గారిని మంత్రిగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారని ఆమె తెలిపారు. మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్లే దిశగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రత్యేక పాత్ర పోషించిన రాజగోపాల్ రెడ్డి గారికి మంత్రి పదవి ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలనలో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తున్నారని, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యధిక సీట్లు గెలిపించిన సత్తా ఉన్న నాయకుడు రాజగోపాల్ రెడ్డి అని,ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ప్రజల మనిషి, అభివృద్ధి ప్రదాత, నిరంతరం ప్రజల కోసమే ఆలోచించే వ్యక్తిత్వం ఉన్న నాయకుడు రాజగోపాల్ రెడ్డి అని వారికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గంలో చోటు కల్పించి ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించుటకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర యావత్ ప్రజానికం కోరుకుంటుందని పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ తెలియజేశారు.

# పేదరికాన్ని నిర్మూలించే ఏకైక ఆయుధం చదువు మాత్రమే..

**-జాటోతు హుస్సేన్ నాయక్ జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్**




మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని యశోద గార్డెన్ లో (ఎన్ టీవీఎస్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామన్న నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన( నవ తెలంగాణ విద్యార్థి సంఘం ) దశాబ్ది ఉత్సవాల్లో, ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ మహబూబాబాద్ డిసెంబర్ 16 (తెలంగాణ సేన ప్రతినిధి): తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం చేసిన ఉద్యమంలో ఎన్ టివిఎస్ ఎంతో గర్వించదగ్గ పాత్రపోషించిందనీ జాతీయ ఎస్టి జాతీయ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోనవ తెలంగాణ విద్యార్థి సంఘం (ఎన్ టీవీఎస్) దశాబ్ది ఉత్సవ సభలో రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ రామన్న నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో జాటోత్ హుస్సేన్ నాయక్ ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడారు. 2012 సంవత్సరం నుంచి 2014 వరకు తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా ఏర్పడి, రాష్ట్రం ఏర్పాటు అయ్యేవరకు ఎన్ టీవీఎస్ కీలక పాత్ర పోషించిందని అన్నారు.విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని విద్యార్థుల పక్షాన నిలబడి న్యాయం కోసం కొట్లాడిందనీ గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దోలి సత్యనారాయణ మాట్లాడుతూ....తెలంగాణ ఉద్యమ సమయంలో మానుకోటకు ఒక ప్రత్యేకత ఉన్నదనీ,విశిష్టమైన చరిత్ర కలిగిన ఈ మానుకోటగడ్డ నుంచి తెలంగాణ ఉద్యమ సమయంలో గిరిజన సామాజిక వర్గానికి చెందినటువంటి విద్యార్థులు కూడా భాగస్వాములు కావడం నిజంగా గర్వించదగ్గ విషయం అని అన్నారు. మహబూబాబాద్ అంటేనే అత్యధికంగా గిరిజన జనాభా కలిగినటువంటి జిల్లా,ఈ ప్రాంతం నుంచి ఐఏఎస్, ఐపిఎస్ ఇతర ఉన్నతమైన రంగాలలో రాణించాలి అని అన్నారు.మన బతుకులు మారాలంటే మన అడుగులు బడివైపు వేయాలి.పేదరికం నిర్మూలించే ఏకైక శక్తి విద్యకు మాత్రమే ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ కాశీరాం, ఎడ్ల అశోక్ రెడ్డి, ధరావత్ భాస్కర్, ఆంగోత్ చందులాల్, డిఎస్ వీరేష్,హలవత్ వర్ధన్,మూలకల నరేష్, చిత్తారి సోమన్న, బోడ చందులాల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభల ద్వారా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక చేయాలి

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవి కుమార్**

ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ ఏటూరునాగారం : డిసెంబర్ 16. రాష్ట్రం లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా గ్రామ సభలు నిర్వహించి ఎంపిక చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవి కుమార్ అన్నారు. ఏటూరు నాగారం సిపిఎం కార్యాలయం లో వాసు అధ్యక్ష తన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రవి కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు జ్ఞారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటుతున్నప్పటికీ లోటు బడ్జెట్ పేరుతో సంక్షేమ పథకాల అమల్లో అలసత్వం ప్రదర్శిస్తుందని అన్నారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని బస్సుల సంఖ్యను పెంచాలని ఆయన అన్నారు. ఎలాంటి తరుగు లేకుండా సన్నధాన్యం కొనుగోలు చేయాలని రైస్ మిల్లర్లు ములుగు జిల్లాలో అక్రమంగా ఐదు నుండి పది కిలోలు కోత విధిస్తున్నారని అన్నారు. ధాన్యము కోతలు విధించడం తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలో లేకపోయినా ములుగు జిల్లాలో మాత్రం రైస్ మిల్లర్లు ప్రభుత్వం కుమ్మక్కు అయి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. ధాన్యం కోతలపై మంత్రి సీతక్క దృష్టి సారించాలని అన్నారు.రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని అన్నారు. అటవీ హక్కు పత్రాలపై రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి, రత్నం రాజేందర్, ఎండీ దావూద్, చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి శ్రీను, ఎండీ గఫూర్, సుధాకర్, చిరంజీవి,




నరసింహ చారి, దామోదర్, సౌమ్య, కృష్ణ బాబు, మల్లారెడ్డి, చిటమట రమేష్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# వికృత రూపం దాలుస్తున్న ఆదానీ, అంబానీల స్నేహం!

**– దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదాని,అంబానీ లతో చేస్తున్న స్నేహం వికృత రూపం దాలుస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు.**

పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా తృతీయ మహాసభల సందర్భంగా సోమవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఎస్ఎంఆర్ గార్డెన్ లో నిర్వహించిన ప్రతినిధుల సభకు హాజరైన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల కష్టార్జితంతో పోగేసిన సంపదను ఆదాని,అంబానీలకు దోచిపెట్టడం సరికాదన్నారు.సౌర విద్యుత్ ప్రాజెక్టుల కోసం విదేశాల్లో సేకరించిన70,80 వేలకోట్ల సంపదను లంచాల రూపకంగా ఏపీ ముఖ్యమంత్రి జగన్ కు రూ .17 వందల ఇచ్చినట్లు అమెరికా ప్రభుత్వం బయట పెట్టిందన్నారు.దీంతో తెలంగాణ రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆదాని ఇచ్చిన రూ.100 కోట్లు తిరిగి ఇవ్వడం సంతోషకరమైన అన్నారు.దావోస్ నగరంలో నిర్వహించిన జాయింట్ మీటింగ్ లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదాని,అంబానీలతో కుదుర్చుకున్న రూ.12400 ల కోట్ల సంగతి ఏంటో ప్రజల ముందు బహిర్గతం చేయాలన్నారు.జెమిలీ ఎన్నికలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం దీన్ని సీపీఐ(ఎం) పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో జమిలి ఎన్నికల బిల్లు పెట్టనుందన్నారు.జమలి ఎన్నికలు ఫెడరల్ వ్యవస్థను దెబ్బ తీయడవే కాకుండా రాష్ట్రాల స్వయం శక్తిని బలహీనపరుస్తుందన్నారు.ఎన్నికల ఖర్చులు తగ్గకపోను మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు.జమిలి ఎన్నికలు దేశ సంక్షేమానికి మంచివి కావన్నారు.ఒక రాష్ట్రంలో అవిశ్వాసంతో ప్రభుత్వం కూలిపోతే తిరిగి ఎన్నికలు నిర్వహించరా? అన్నారు.6 గ్యారంటీల పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా ఉత్సవాలు చేయడం లో అర్థం లేదన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలయ్యాయో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే చెప్పుతున్న ప్రజాసామ్య పరిరక్షణ ఏడవ గ్యారంటీ అమలు చేయడం లేదన్నారు.హైడ్రా పేరుతో పేదల ఇండ్లకు కూల్చడం,రామగుండం అడవులు నరకడం, ప్రాజెక్టుల పేదల భూములు గుంజుకోవడం, గ్రూపు వన్ విద్యార్థుల అరెస్టు చేయడం ఆ ప్రజాస్వామ్యకం కాదా అని ప్రశ్నించారు.గత బీఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా ఏమీ లేదన్నారు.ముఖ్యమంత్రిలు ఎక్కడికి పోతే అక్కడ సిపిఐ(ఎం) నాయకులన అరెస్టు చేయడంలో ఇద్దరూ ఒకటే అన్నారు.ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేసి పాలించాలని కోరారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడితే సిపిఐ(ఎం) చూస్తూ ఊరుకోదన్నారు.ఈ విలేకరుల సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు చెరువల్లి సీతారాములు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ వీరయ్య,జూలకంటి రంగారెడ్డి,పోతినేని సుదర్శన్, బొంతల చంద్రారెడ్డి,జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్,రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ,బట్టుపల్లి అనురాధ, పార్టీ




జిల్లా కార్యవర్గ సభ్యులు మంగా నర్సింహులు,మాటూరు బాలరాజు,కల్లూరి మల్లేశం,దోనూరి నర్సిరెడ్డి,దాసరి పాండు,మేక అశోక్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండి పాషా, మండల కార్యదర్శి గంగాదేవీ సైదులు, కార్యదర్శి గోషిక కరుణాకర్,జిల్లా %ణ్ఖీ×% అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధుకృష్ణ,గడ్డం వెంకటేష్ మండల నాయకులు రాగిరు కిష్టయ్య, తడక మోహన్,చింతల సుదర్శన్,పల్లె శివకుమార్,బోదాస్ వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు

# ఆదమరిస్తే అంతే...

**– ప్రమాదకరంగా మారిన రోడ్డు ప్రయాణం .. పట్టించుకోని పాలకులు, అధికారులు**

నర్సంపేట, తెలంగాణ సేన న్యూస్ : నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి మల్లంపల్లి రోడ్డు జాతీయ రహదారి 365 వెళ్ళే రహదారి దర్గాకు పక్కనే ఆనుకొని ఉన్న కల్వర్టు ఉన్నబడిన వర్షాలకు కోతకు గురైంది అధికారులు నామమాత్రంగా మారమ్మతులు చేశారు. కానీ క్రమక్రమంగా కల్వర్టుపై ఉన్న కంకర మట్టి జారి కాలువలో పడిపోవడంతో ప్రమాదకరంగా మారింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు..నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ఈ రోడ్డు చీకట్లో కనిపించని గుంత కారణంగా చాలా వాహనాలు గుంతలో పడి ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ కల్వర్టు దగ్గర చాలా ప్రమాదాలు జరిగాయి, రోడ్డు ఇరుకుగా మారి పెద్ద పెద్ద వాహనాలు వస్తే ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది ఈ మధ్యన ఒక లారీ కల్వర్టుపై రిపేరు వచ్చి ఆగిపోవడంతో గంట పాటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు ఇకనైనా అధికారులు కళ్ళు తెరచి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని నర్సంపేట పట్టణ భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది.



# భూదేవి హిల్స్ భూముల సర్వే చెయ్యించండి

**– సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**

హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ : గాజులరామారం రెవిన్యూ పరిది భూదేవిహిల్స్ లో ప్రభుత్వ,ప్రైవేట్ భూములు ఓవర్లాపింగ్ సమస్య ఉందని దానిని అసారా చేసుకొని భూకబ్జాదారులు ప్రభుత్వ భూమిని కూడా తన భూమే అని చెప్పి ప్లాట్లుగా చేసి సుమరు 15 నుండి 20లక్షలకు అమ్ముతు ప్రజలను మోసం చేస్తున్నారని కావున వెంటనే సర్వే నిర్వహించి ఎంత ప్రభుత్వ భూమి,ప్రైవేట్ భూమి ఉందొ తేల్చాలని నేడు కలెక్టరేట్లో ప్రజావాణి సందర్భంగా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వరు మాట్లాడుతూ 2018లొ కోర్టు సర్వే చెయ్యాలని ఆదేశాలు ఇచ్చినప్పటికి నేటికీ కూడా సర్వే చెయ్యకపోవడం అధికారుల పనితీరు ఎలా ఉందొ తెలియచేస్తుందని,అధికారుల నిర్లక్ష్యానికి కారణం అలసత్వమా లేక భూకబ్జాదారులతో ఏమైనా లాలూచి పడ్డారా అని ఆలోచించాల్సి వస్తుందని వెంటనే సర్వే చెయ్యకపోతే అదే కోర్టుకు అధికారులను పిలిపించాల్సి వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి గారు వెంటనే డీ ఐ గారిని పిలిపించి సర్వే కోసం ఏర్పాట్లు చేసుకొని హద్దులు తేల్చాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్ పాల్గొనడం జరిగింది.



# కంటోన్మెంట్ కు ప్రతిష్టాత్మక రక్షా మంత్రి అవార్డు ప్రదానం..

కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 16: " స్వచ్ఛ చావనీ –స్వచ్ఛ్ చావనీ " 2024 ఎక్సెలెన్స్ ' ఏ ' కేటగిరి విభాగంలో ప్రతిష్టాత్మక కేంద్ర రక్షా మంత్రి అవార్డును సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కు కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేత్ ప్రధానం చేశారు. సోమవారం డిఫెన్స్ ఎస్టేట్ డే ను పురస్కరించుకొని న్యూ ఢిల్లీలోని చాణక్య అడిటోరియంలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్, నామినేటెడ్ సభ్యులు జె.రామకృష్ణ, హెల్త్ సూపరింటిండెంట్ దేవేందర్,శానిటేషన్ సూపరింటిండెంట్ ఆకుల మహేందర్ లు రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేత్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా బోర్డ్ మెంబర్ జె.రామకృష్ణ మాట్లాడుతూ ...కంటోన్మెంట్ బోర్డ్ అధికారులు, ఉద్యోగులు, కార్మికుల నిరంతర కృషి మరియు వారి అంకితభావనీకి ఈ అవార్డు నిదర్శనమని అన్నారు. కంటోన్మెంట్ ప్రజల సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ దేశంలో అన్నిరంగాలలో మొదటి స్థానంలో నిలుస్తుందని, అభివృద్ధిలో దూసుకువెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే బోర్డ్ అధికారులకు, ఉద్యోగులకు, కార్మికులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రక్షణ శాఖ డైరెక్టర్ జనరల్ రాజేశ్వరన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో ఢిల్లీ టూరిజం.. జైలు టూరిజం బాగా నడుస్తోంది.. కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ సెటైర్లు



ఆర్థిక మంత్రి ప్రసంగం పూర్తిగా అవాస్తవమని "హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్" పేరుతో ఆర్బీఐ విడుదల చేసిన నివేదికలో నిరూపితమైందని కేటీఆర్ అన్నారు. 2014–15లో తెలంగాణ మొత్తం రుణాలు రూ.72 వేల 658 కోట్లు ఉండగా, 2024 మార్చి నాటికి ఈ రుణాల మొత్తం రూ. 3,89, 673 కోట్లకు చేరిందని ఆర్బీఐ వెల్లడించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ అప్పులు కేవలం రూ.3.89 లక్షల కోట్లు అని ఆర్బీఐ నివేదికలో స్పష్టం చేస్తే.. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రూ.7లక్షల కోట్లు అంటూ తప్పుదోవ పట్టిస్తుందని విమర్శించారు. రాష్ట్ర అప్పులపై ఆర్థిక మంత్రి ఉద్దేశపూర్వకంగానే తప్పుడు సమాచారమిచ్చి, గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించారని అన్నారు. అందుకే తెలంగాణ శాసనసభ కార్య విధాన మరియు కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 168 (1) నిబంధన ప్రకారం బీఆర్ఎస్ శాసనసభా పక్షం తరపున ఆర్థిక మంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యేల హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న అంశంలోనూ సభా హక్కుల నోటీసులు ఇచ్చామని తెలిపారు. లగచర్ల వంటి బాధాకరమైన సంఘటన జరిగినప్పుడు, టూరిజంపైన అసెంబ్లీలో చర్చ పెట్టడం ప్రభుత్వ ప్రాధాన్యతలకు అద్దం పడుతుందని కేటీఆర్ విమర్శించారు. లగచర్ల అంశంపై శాసనసభలో చర్చించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశామని తెలిపారు. అసలైన అప్పులతో రాష్ట్ర ప్రభుత్వం సవరణ స్టేట్‌మెంట్ ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సవరణ ఇవ్వని పక్షంలో సభా హక్కుల ఉల్లంఘన తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని కోరారు. గతంలో తానే స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిపై ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్‌ను అప్పటి స్పీకర్ మనోహర్ అంగీకరించారని గుర్తుచేశారు. దానిపై అప్పుడు సభలో చర్చ జరిగిందని పేర్కొన్నారు. గతంలో ఉన్న పద్ధతులు, సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రివిలేజ్ మోషన్ కు అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను విజ్ఞప్తి చేశామని తెలిపారు. గతంలో ఉన్నటువంటి సాంప్రదాయాలను పరిగణలోకి తీసుకుని సభా హక్కుల ఉల్లంఘన తీర్మానానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ శాసనసభలో అనుమతి ఇస్తారని ఆశిస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర కాంగ్రెస్ నేతలు అప్పులపై బయట కూడా అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. 7 లక్షల కోట్ల అప్పు అంటూ లేని అప్పు గురించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్లు చెబుతున్న అప్పుల లెక్కలు తప్పు కాబట్టి.. ఈ ప్రభుత్వం కడుతున్నామని చెబుతున్న నెలకు 6వేల 500 కోట్ల వడ్డీ లెక్కలు కూడా తప్పే అని స్పష్టం చేశారు. ఏడాదికి కేవలం రూ.22 వేల కోట్ల వడ్డీ మాత్రమే కడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉండగా కేవలం టూరిజంపైనే రాష్ట్ర ప్రభుత్వం చర్చకు స్వీకరించడం బాధాకరమని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఢిల్లీ టూరిజం, జైలు టూరిజం బాగా నడుస్తున్నాయని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ఢిల్లీకి 100కి పైగా చేసిన పర్యటనలతో ఢిల్లీ టూరిజం బాగా పెరిగిందని విమర్శించారు. మరోవైపు 40 మంది లగచర్ల రైతులను జైలులో పెట్టడం, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న సోషల్ మీడియా కార్యకర్తల నుంచి మొదలుకొని పార్టీ నాయకులను జైల్లో పెడుతున్న జైలు టూరిజం.. బెయిల్ వచ్చిన తర్వాత కూడా నటులను జైలులో ఉంచుతున్న జైలు టూరిజం.. ప్రభుత్వ పథకాలపై మాట్లాడుతుంటే జైలుకు పంపిస్తామని ముఖ్యమంత్రి చేస్తున్న జైలు టూరిజం.. ఈ విధంగా తెలంగాణలో జైలు టూరిజం బాగా నడుస్తుందని అన్నారు. సర్పంచ్‌ల సమస్యలపై కూడా శాసన సభలో చర్చకు లేవనెత్తామని కేటీఆర్ తెలిపారు. సర్పంచ్‌లకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ తరఫున డిమాండ్ చేశామన్నారు. గత నెలలో బడా కాంగ్రాక్టర్లకు ఇచ్చిన రూ.1200 కోట్ల నిధుల్లో సగం ఇస్తే.. సర్పంచ్‌ల సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలని స్పీకర్ కు కూడా విజ్ఞప్తి చేశామని నచెప్పారు. లగచర్ల అంశంపై కూడా సభలో చర్చించాలని స్పీకర్‌ను కోరినట్లు కేటీఆర్ తెలిపారు. రైతులను అక్రమంగా జైలులో ఉంచిన కాంగ్రెస్ సర్కార్ తీరుపై రాష్ట్ర ప్రజలు ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరిని శాసన సభలో తెలియజేయాలని డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం పారిపోయింది : సబితా ఇంద్రారెడ్డి

రాష్ట్రంలో 1913 జీరో ఎన్‌రోల్‌మెంట్ స్కూళ్లున్నాయని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. స్కూళ్లలో జీరో ఎన్‌రోల్‌మెంట్‌పై చర్చించాలని కోరామని అన్నారు. విద్యాలయాలపై తమ ప్రశ్నను చర్చకు అనుమతించలేదని పేర్కొన్నారు. గురుకులాలు అంటే ఈ ప్రభుత్వానికి కేసీఆర్‌నే కనిపిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన గురుకులాల్లో 5 లక్షల మంది చదువుతున్నారని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో ఈ ఏడాది 2 లక్షల మంది తక్కువగా చేరారని పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదని ప్రశ్నించారు. కేవలం 10 మంది విద్యార్థులున్న దాదాపు 4 వేల స్కూళ్లు ఉన్నాయని చెప్పారు. 10 మందికి లోపు విద్యార్థులున్న స్కూళ్ల టీచర్లను వేరే చోటికి బదిలీ చేస్తున్నారని మండిపడ్డారు. దాదాపు 6 వేల స్కూళ్లు మూసివేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. కేసీఆర్ హయాంలో విద్యార్థులకు మార్నింగ్ బ్రేక్‌పాస్ట్ ఇచ్చామని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ ప్రభుత్వం మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్ ఎత్తిసిందని అన్నారు. విషాహారం, కుక్క, పాముకాట్లతో గురుకులాల్లో విద్యార్థులు చనిపోతున్నారని సబితా ఇంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# మీరు ఎన్ని రోజులు చెప్తే అన్ని రోజులు నిర్వహించాలా

-మొదటిపేజీ తరువాయి

కార్పొరేషన్ లోన్లతో కలిసి మొత్తం లెక్కలు బయటపెట్టాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. కార్పొరేషన్ పేరుతో చేసే అప్పులు సైతం ప్రభుత్వ ఖాతాల్లోకే వస్తాయనే విషయం కేటీఆర్ తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు. శాసనసభలో ఎవరి పాత్ర వారిదేనని, ప్రివిలేజ్ మోషన్ ఇవ్వడం వాళ్ల హక్కంటూఆయన చెప్పారు. అసెంబ్లీకి కేసీఆర్ రాకుండా కొసరు నేతలను పంపుతున్నారని మంత్రి మండిపడ్డారు. అసెంబ్లీకి కేసీఆర్ వస్తే ఆయనతో కూర్చొని మాట్లాడాలనే కోరిక తనకు వ్యక్తిగతంగా ఉన్నట్లు పొంగులేటి చెప్పుకొచ్చారు. కేటీఆర్ ఆరోపించినట్లు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్‌లో ఆదాయం తగ్గలేదని, పెరుగుతోందని మంత్రి చెప్పారు. కాంగ్రెస్ ఏడాది పాలనా కాలంపై ప్రజల్లో ఎలాంటి వ్యతిరేకత లేదని అన్నారు. వైఎస్ఆర్ హయాంలోనూ ఇలానే ప్రచారం జరిగిందని మంత్రి మండిపడ్డారు. పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ విషయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ పాలసీనే రాష్ట్రంలో అమలు జరుగుతోందని మంత్రి పొంగులేటి వెల్లడించారు.



### ఎన్ని రోజులంటే..

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలను మరో ఐదు రోజులపాటు నిర్వహించాలని శాసనసభా స్పీకర్ గడ్డం ప్రసాద్ వెల్లడించారు. ఈనెల 21 వరకూ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నట్లు బీఏసీ ప్రకటించింది. ఇవాళ (సోమవారం) మధ్యాహ్నం అసెంబ్లీలోని స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశమైంది. ఈ సమావేశంలో అదానీ, రేవంత్ రెడ్డి ఉన్న టీషర్ట్స్ గురించి కాంగ్రెస్, బీఆర్ఎస్ సభ్యుల మధ్య వాడీవేడి చర్చ జరిగింది. టీషర్ట్స్ వేసుకుని వస్తే తప్పేంటని బీఆర్ఎస్ సభ్యులు ప్రశ్నించారు. పార్లమెంట్‌కు రాహుల్ గాంధీ టీషర్ట్స్ వేసుకుని వెళ్లడం లేదా అంటూ హరీశ్ రావు ప్రశ్నించారు. అనంతరం సమావేశం నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు వాకౌట్ చేశాయి. సభా పనిదినాలు, సబ్జెక్ట్‌పై క్లారిటీ ఇవ్వనందుకే వాకౌట్ చేసినట్లు ఆ పార్టీల నేతలు తెలిపారు.

### నాకు తెలియదా?

అయితే అసెంబ్లీ నిబంధనల మేరకే బీఏసీ సమావేశం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. బీఏసీలో బీఆర్ఎస్ వ్యవహరించిన తీరు సరిగ్గా లేదంటూ భట్టి మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్ని రోజులు నడుపాలన్నది స్పీకర్ నిర్ణయిస్తారని, పదేళ్లు పాలించిన వారికి ఈ విషయం తెలియదా? అంటూ ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీశ్ రావు చెప్పినట్లే సభా పనిదినాలు ఉండాలంటే ఎలా అని డిప్యూటీ సీఎం మండిపడ్డారు. తాను ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందో తెలియదా? అంటూ ధ్వజమెత్తారు. ఇప్పుడు కూడా సభ ఎన్ని రోజులు జరపాలో స్పీకరే నిర్ణయిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు.

# మోదం... ఖేదం

-మొదటిపేజీ తరువాయి

10 రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ విజయాలను ఎత్తిచూపారు, కానీ అమలు చేయని హామీలపై విమర్శలను కొట్టివేశారు.2023 నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నిల్లో రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు చెక్ పెట్టింది. కాంగ్రెస్ అధికారం చేపట్టింది. తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో సంక్షేమం, సంస్కరణ చర్యలు, పారదర్శకతోపాటు అనే హామీలు ఇచ్చింది. ఇది తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజల నెరవేరని ఆకాంక్షలతో పాటు, బీఆర్ఎస్ అనేక పెండింగ్ వాగ్దానాలు, నాటి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు (కెసిఆర్) ఏకపక్ష పాలనా శైలికి వ్యతిరేకంగా ప్రజల అసంతృప్తి కాంగ్రెస్ విజయం ఖాయమైంది.అధికారం చేపట్టిన రెండు రోజులకే మహాలక్షిమ పథకంలో భాగంగా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్ సదుపాయం కల్పించారు. ఇప్పటికీ అమలవుతోంది. అయితే దీనిపై విమర్శలు కూడా ఉన్నాయి. తర్వాత ప్రజాపాలన పేరుతో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. ఏయే పథకాలు ఎవరికి కావాలి.. ఎవరు అర్హులు అనే వివరాలు తెలుసుకుని కంప్యూటరీకరణ చేసింది. తర్వాత 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేసింది. అయితే రేషన్ కార్డు నిబంధన విధించింది. దీంతో అర్హత ఉన్న చాలా మంది లబ్ధి పొందలేకపోతున్నారు. తర్వాత రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకం ప్రారంభించింది. ఇది కూడా కొందరికే అందుతోంది.తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న



బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా కొత్త కార్డుల జారీపై నిర్ణయం తీసుకోలేదు. పథకాలకు రేషన్ కార్డు అర్హతగా పెట్టడంతో చాలా మంది కొత్త కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు.రైతు రుణమాఫీ చేసినప్పటికీ చాలా మందికి అందలేదన్న అభిప్రాయం ఉంది. 80 శాతం మందికి రుణమాఫీ జరిగింది. అయినా ప్రతిపక్షాలు రుణమాఫీ చాలా మందికి కాలేదన్న ప్రచారం చేస్తున్నాయి. రూ.2 లక్షలకు పైగా రుణం తీసుకున్నవారికి మాత్రమే మాఫీ కాలేదని తెలుస్తోంది. ఇక రైతు భరోసా ఇవ్వలేదు. ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చింది.ఇక తాము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారు. కానీ రుణమాఫీ మినహా ఒక్క గ్యారంటీ కూడా పూర్తిగా అమలు కాలేదు. రూ.7 లక్షల కోట్ల అప్పుల కారణంగానే హామీలు అమలు చేయడం లేదని చెబుతోంది. పింఛన్లు రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ, ఇప్పటికీ అమలు కాలేదు. విద్యార్థులకు రూ.5 లక్షల రుణ కార్డులు, విద్యార్థినులకు స్కూటీలు అందలేదు.హైదరాబాద్‌లో ఆక్రమణల తొలగింపు కోసం ఏర్పాటు చేసిన హైడ్రా మొదట రాష్ట్ర వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. కానీ, తర్వాత హైడ్రా తీరుపై విమర్శలు వ్యక్తమయ్యాయి. పేదల ఇళ్లను కూల్చడంతో చాలా మంది వ్యతిరేకించారు. ఇక మూసీ ప్రక్షాళనపై రాజకీయ దుమారం కొనసాగుతోంది. ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లను కూల్చడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఇక పేదలకు ఇందిరమ్మ పథకంలో ఇళ్లు నిర్మిస్తామని, సొంత జాగా ఉన్నవారికి రూ.5 లక్షలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీలు చ్చింది. కానీ ఏడాది గడిచినా ఒక్కరికి కూఏడా ఇళ్లు ఇవ్వలేదు. ఇటీవలే ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా సర్వే చేస్తోంది.మొత్తంగా కాంగ్రెస్‌పాలనపై పూర్తిగా వ్యతిరేకత రాలేదు. దీంతో ప్రతిపక్ష బీఈఆర్ఎస్ అధినేత కూడా మౌనంగా ఉంటున్నారు. విమర్శించేందుకు పెద్దగా అంశాలు దొరకడం లేదు. దీంతో కేటీఆర్, హరీశ్‌రావుతోనే ప్రభుత్వంపై విమర్శలు చేయిస్తున్నారు.

# పేరుకే మూడు చక్రాల బుల్లి కారు.. కానీ ఫీచర్లు తెలిస్తే మాత్రం దిమ్మతిరగాల్సిందే!

మరికొద్ది రోజుల్లోనే మూడు చక్రాలు కలిగిన బుల్లి ఎలక్ట్రిక్ కారు మార్కెట్లోకి విడుదల కానుంది. కారు చిన్నదే అయినప్పటికీ ఫీచర్లు మాత్రం ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఎక్కువ శాతం సామాన్య అలాగే మధ్య తరగతి కుటుంబాలు ఎక్కువగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఈ మధ్యతరగతి కుటుంబాలలోని వ్యక్తులు ఎక్కువ శాతం మోటార్ సైకిల్స్ ని వినియోగిస్తూ ఉంటారు. కారు కొనుగోలు చేసే అంత స్తోమత ఉండదు. కొంతమంది చిన్న చిన్నగా డబ్బులు పొదుపు చేసుకొని బడ్జెట్ ధరలో ఉండే కార్లను కొనుగోలు చేయాలని చూస్తూ ఉంటారు. ఇలా కార్లను కొనుగోలు చేయలేని వారు బస్సులు, రైళ్లు తదితర ప్రయాణ సాధనలపై ఆధారపడతారు. ఇక అత్యవసర సమయంలో ప్రయాణానికి ఇబ్బందులు ఎదురవుతాయి. ఇలాంటి వారందరి కోసం తక్కువ ధరలో ఎలక్ట్రిక్ కారు అందుబాటులోకి వచ్చింది. స్ట్రోమ్ ఆర్3 పేరుతో విడుదలైన ఈ కారును ఒక్కసారి రీచార్జి చేస్తే సుమారు 200 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చట. ఈ కారు చూడడానికి చిన్నగా మూడు చక్రాలతో ఉన్నప్పటికీ ఈ కారు ఫీచర్లు మాత్రం ప్రతి ఒక్కరిని ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. కాగా స్ట్రోమ్ ఆర్3 పేరుతో విడుదల చేసిన ఈ కారుకు మూడు చక్రాలు ఉంటాయి. స్ట్రోమ్ ఆర్3 ఎలక్ట్రిక్ కారు ధర రూ.4.5 లక్షలు మాత్రమే. దీన్ని ఒక్కసారి రీచార్జి చేస్తే దాదాపుగా 200 కిలో మీటర్ల రేంజ్ ని అందిస్తుందట. దీనిలో శక్తివంతమైన ఎలక్ట్రిక్ బ్యాటరీ, అధిక సామర్థ్యం కలిగిన మోటార్లను ఏర్పాటు చేశారు. ఈ కారుకు రెండు డోర్లు ఏర్పాటు చేశారు. మూడు చక్రాలు అమర్చారు. ఆకర్షణీయమైన డిజైన్, చిన్న బానెట్, విశాలమైన ఎయిర్ డ్యామ్, ఎల్ ఈడీ లైట్లు, డ్యూయల్ టోన్, సన్ రూఫ్ వంటి ఫీచర్స్ యూజర్స్ ని బాగా ఆకట్టుకుంటున్నాయి. ఈ బుల్లి ఎలక్ట్రిక్ కారు పొడవు 2907, వెడల్పు 1405, ఎత్తు 1572, గ్రౌండ్ క్లియరెన్స్ 185 మి.మీలుగా ఉన్నాయి. కారు మొత్తం బరువు 550 కిలోలు ఉంటుంది. దీనికి 13 అంగుళాల స్టీల్ వీల్స్ అమర్చారు. స్ట్రోమ్ ఆర్ 3 కారు ఇంకా మార్కెట్ లోకి విడుదల కాలేదు. దీనికి తుది మెరుగులు దిద్దడంలో కంపెనీ బిజీగా ఉంది. అవన్నీ పూర్తయ్యాక, పరీక్షలు జరిపి, ఎలాంటి లోటుపాట్లు లేవని నిర్ధారణ అయిన తర్వాత కారును మార్కెట్ లోకి విడుదల చేయనున్నారు. ఈ సరికొత్త ఎలక్ట్రిక్ కారుకు ప్రజల ఆదరణ బాగుంటుందని భావిస్తున్నారు.



సామాన్యులకు కూడా అందుబాటు ధరలో లభించడం, మెరుగైన రేంజ్ కారణంగా అందరికీ దీనిపై ఆసక్తి నెలకొంది. అలాగే డిజైన్ కూడా చాలా అద్భుతంగా ఉంది. మూడు చక్రాలలో చాలా అందంగా తీర్చిదిద్దారు. మరి ఈ కారును మార్కెట్లోకి వచ్చిన తర్వాత వినియోగదారులను ఏ మేరకు మెప్పిస్తుందో చూడాలి మరి.



## విశాఖ మార్కెట్లో ధరతి బ్రో ఎలక్ట్రిక్ వాహనం

విశాఖపట్నం కేంద్రంగా నిర్మితమైన ఎలక్ట్రికల్ వాహనం ధరతి బ్రోను ఆదివారం ధరతి గ్రీన్ ప్రయివేట్ లిమిటెడ్ చైర్మన్ అండ్ ఎండి డాక్టర్ డి జైభారత్ విడుదల చేశారు. విశాఖపట్నం సిరిపురంలోని ఓ హెూటల్‌లో జరిగిన వాహన ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ తమ వాహనం ప్రత్యేకమైన డిజైన్ కలిగి, ప్లాస్టిక్ భాగాలు లేకుండా పూర్తి మెటల్ బాడీతో నిర్మితమైందని చెప్పారు. 2.2 కిలోవాట్ల పీక్ పవర్ బిఎల్డిసి మోటార్ 2.4 కిలోవాట్ బ్యాటరీ ప్యాక్‌తో వంద కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుందని తెలిపారు. భారతదేశంలో మొదటిసారిగా ద్విచక్ర వాహనంలో రైడర్, పిలియన్ రైడర్‌కు ఒక మీటరు పొడవు ఫుట్ రెస్ట్‌తో వస్తుందని వివరించారు. పార్కింగ్, 3-స్పీడ్ మోడ్స్ (ఎకో, నార్మల్, స్పోర్ట్), క్రూస్ మోడ్, రివర్స్ మోడ్, వాక్ అసిస్ట్ మోడ్, పవర్ సేవింగ్ మోడ్, సైడ్ స్టాండ్ సెన్సార్, యాంటీ థెఫ్ట్, డౌన్ హిల్, అప్-హిల్, స్టాల్-హాల్ట్, రీజెనరేటివ్ బ్రేకింగ్, రీజెనరేటివ్ థ్రోటిల్, హిల్ అసిస్ట్, యుఎస్‌బి ఛార్జింగ్, సిబిఎస్ ఫీచర్లతో మార్కెట్లో లభిస్తుందని ఆయన తెలిపారు.

## మరో 15 రోజుల్లో హెూండా ఈవీ స్కూటర్ల బుకింగ్స్ షురూ

ప్రపంచవ్యాప్తంగా ఇటీవల కాలంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం బాగా పెరిగింది. ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలు పెరుగుతున్న పెట్రోల్ ధరల నుంచి రక్షణకు ఈవీ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో టాప్ కంపెనీల నుంచి స్టార్టప్‌ల వరకు ఈవీలను రిలీజ్ చేస్తున్నాయి. తాజాగా ప్రముఖ కంపెనీ హెూండా ఈవీ రంగంలోకి అడుగుపెడుతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. హెూండా మోటార్ సైకిల్ స్కూటర్ ఇండియా ఇటీవల హెూండా యాక్టివా-ఈ, క్యూసీ-1 అనే రెండు ఎలక్ట్రిక్ స్కూటర్లను రిలీజ్ చేసిన విషయంలో తెలిసిందే. ఈ రెండు స్కూటర్లను నవంబర్ 27, 2024న బెంగళూరులో ప్రకటించారు. అయితే తాజాగా ఈ స్కూటర్ల బుకింగ్స్ గురించి హెూండా ప్రతినిధులు క్లారిటీ ఇచ్చారు. ఈ రెండు స్కూటర్ల బుకింగ్‌లు జనవరి 1, 2025న ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. అలాగే ఈ స్కూటర్ల డెలివరీలు మాత్రం ఫిబ్రవరి 2025లో ప్రారంభం కానున్నాయని వివరించారు. ఇక ఫీచర్ల విషయానికి వస్తే యాక్టివా-ఈ స్కూటర్ రిమూవబుల్ బ్యాటరీ మేకానిజంతో వస్తుంది. యాక్టివా -ఈ స్కూటర్ రెండు 1.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీలతో వస్తుంది. ఒక్కో ఛార్జ్‌కు 102 కిలోమీటర్ల పరీక్ష పరిధిని అందిస్తుంది. ఈ బ్యాటరీలను ప్రస్తుతం బెంగళూరు, ఢిల్లీలో అందుబాటులో ఉన్న హెూండా పవర్ ప్యాక్ ఎక్స్ఛేంజర్ స్టేషన్లలో మార్చుకోవచ్చు. యాక్టివా-ఈ స్కూటర్ 6 కేడబ్ల్యూ గరిష్ట శక్తిని, 22 ఎన్ఎం టార్క్‌ను అందించే ఎలక్ట్రిక్ మోటారు ద్వారా శక్తిని పొందుతుంది. ఈ స్కూటర్ 7.3 సెకన్లలో 60 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుందని హెూండా ప్రతినిధులు చెబుతున్నారు. గంటకు 80 కిలోమీటర్ల గరిష్ట వేగాన్ని చేరుకోగలదు. ఈ స్కూటర్ హెూండాకు సంబంధించిన



రోడ్ సింక్ డుయో అప్లికేషన్ ద్వారా నావిగేషన్, అప్‌డేట్‌ల కోసం కనెక్టివిటీ ఫీచర్‌లతో కూడిన 7 అంగుళాల డిజిటల్ స్క్రీన్‌తో ఆకర్షణీయంగా ఉంటుంది. హెూండా క్యూసీ-1 స్కూటర్ ఫిక్స్‌డ్ 1.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తుంది.

ఈ స్కూటర్‌ను ఓ సారి చార్జ్ చేస్తే 80 కిలోమీటర్ల పరిధిని అందిస్తుంది. స్కూటర్‌ను ఆఫ్-బోర్డ్ ఛార్జర్‌ని ఉపయోగించి ఇంట్లో ఛార్జ్ చేయవచ్చు. ఈ స్కూటర్ 80 శాతం ఛార్జ్‌ని చేరుకోవడానికి సుమారు 4.5 గంటలు, పూర్తి ఛార్జ్‌కి 6.5 గంటలు పడుతుంది. క్యూసీ-1 స్కూటర్ గంటకు 50 కిలోమీటర్ల గరిష్ట వేగాన్ని కలిగి ఉంటుంది. ఈ స్కూటర్ రెండు రైడింగ్ మోడ్‌లను కలిగి ఉంటుంది. ఇది అవసరమైన సమాచారం కోసం చిన్న 5 అంగుళాల ఎల్‌సీడీ స్క్రీన్, మొబైల్ ఛార్జింగ్ కోసం యూఎస్‌బీ టైప్-సీ పోర్ట్‌తో ఆకర్షణీయంగా ఉంటుంది. ఈ రెండు స్కూటర్లు మొదట్లో బెంగళూరు, ఢిల్లీ, ముంబైతో సహా ఎంపిక చేసిన నగరాల్లో అందుబాటులో ఉంటాయి.

## పెట్రోలు ధరల టెన్షన్‌కు ఇక టాటా..



కొత్త కారును కొనుగోలు చేయాలనే కోరిక చాలామందికి ఉంటుంది. అయితే పెరుగుతున్న పెట్రోలు ధరలు వారిని వెనక్కులాగుతూ ఉంటాయి. వాటి కారణంగా కారును సక్రమంగా నిర్వహించలేమేమోననే భయం వెంటాడుతుంది. ఇలాంటి వారందరి కోసం సీఎన్ జీ కార్లు అందుబాటులోకి వచ్చాయి. కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్జీ)తో ఇవి నడుస్తాయి. పెట్రోలుతో పోల్చితే సీఎన్జీ ధర తక్కువగా ఉంటుంది. అత్యవసర సమయంలో పెట్రోలుతో కూడా నడిచేలా వీటిని రూపొందించారు. ఈ నేపథ్యంలో రూ.8 లక్షల ధరలో అందుబాటులో ఉన్న ప్రముఖ కంపెనీల బెస్ట్ సీఎన్జీ కార్లు ఇవే. టాటా పంచ్ లోని బేస్ మోడల్ పెట్రోలు కారు ధర రూ.6.12 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. దీనిలో రెండు సీఎన్జీ వేరియంట్లు అందుబాటులో ఉన్నాయి. సీఎన్జీ బేస్ ప్యూర్ వేరియంట్ రూ.7.22 లక్షలు, అడ్వెంచర్ సీఎన్జీ వేరియంట్ రూ.7.94 లక్షలు పలుకుతుంది. టాటా పంచ్ సీఎన్జీ కారు 6000 ఆర్పీఎం వద్ద 72.4 బీహెచ్పీ, 3250 ఆర్పీఎం వద్ద 103 ఎన్ఎం టార్కును విడుదల చేస్తుంది. 3.5 అంగుళాల ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్, నాలుగు స్పీకర్ల ఆడియో సెటప్ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్ 1.2 ఎంటీ డ్యూయల్ సీఎన్జీ మాగ్నా వేరియంట్ రూ.7.75 లక్షలకు అందుబాటులో ఉంది. ఇది 6000 ఆర్పీఎం వద్ద 68 బీహెచ్పీ, 4000 ఆర్పీఎం వద్ద 95.1 ఎన్ఎం టార్కును విడుదల చేస్తుంది. 3.5 అంగుళాల ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్, యూఎస్బీ టైప్ సీ ఫాస్ట్ చార్జర్, అడ్జెస్టబుల్ డ్రైవర్ సీటు తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. మాన్యువల్ తో కూడిన బేస్ పెట్రోలు వేరియంట్ రూ.5.92 లక్షలకు అందుబాటులో ఉంది. మారుతీ సుజకీ సెలెరియో వీఎక్స్ఐ సీఎన్జీ వేరియంట్ రూ.6.73 లక్షలకు (ఎక్స్ షోరూమ్) అందుబాటులో ఉంది. దీనిలో 1.0 లీటర్ కే సిరీస్ సీఎన్ జీ ఇంజిన్ ఏర్పాటు చేశారు. దీని నుంచి 5300 ఆర్పీఎం వద్ద 55.9 బీహెచ్పీ, 3400 ఆర్పీఎం వద్ద 82.1 ఎన్ఎం టార్క్ విడుదల అవుతుంది. డ్యూయల్ ఎయిర్ బ్యాగులు, ఈబీడీతో కూడిన ఏబీఎస్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్ తదితర ప్రత్యేతకలు ఉన్నాయి. దీనిలోని పెట్రోలు వేరియంట్ రూ.5.36 లక్షలు పలుకుతోంది. టాటా ఆల్ట్రోజ్ బేస్ పెట్రోలు కారు వేరియంట్ రూ.6.49 లక్షలు, బేస్ సీఎన్ జీ వేరియంట్ రూ.7.44 లక్షలకు అందుబాటులో ఉంది. సీఎన్ జీ కారును ఎనిమిది రకాల వేరియంట్లలో తీసుకువచ్చారు.

## గోల్డ్ లవర్స్‌కి అదిరిపోయే న్యూస్.. తగ్గిన బంగారం ధర

దేశ వ్యాప్తంగా బంగారం వెండి ధరలు పెరుగుతూ, తగ్గుతూ ఉంటాయి. ప్రస్తుతం బంగారం, వెండి ధరలు కూడా ఇదే బాటలో పయణిస్తున్నాయి. మొన్నటి వరకు పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు, క్రమంగా తగ్గుతున్నాయి. ఈ రోజు ఉదయం దేశ వ్యాప్తంగా నమోదైన రేట్లు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దాం. గోల్డ్ లవర్స్‌కి అదిరిపోయే న్యూస్ వచ్చింది. కొంతకాలంగా పెరుగుతూ షాకిస్తోన్న బంగారం ధరలు, ఎట్టకేలకు దిగివస్తున్నాయి. దీంతో బంగారం కొనేందుకు సరైన సమయం ఇదే నంటున్నారు



నిపుణులు. గత రెండు రోజులుగా బంగారం ధరలు భారీగా తగ్గాయి. ఇవాళ సోమవారం రూ. 10 మేరకు బంగారం ధర తగ్గింది. దేశంలో వివిధ నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దాం. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 71,540గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 78,030గా నమోదైంది. ఇక కోల్‌కతాతో పాటు చెన్నై, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 71,390గా నమోదవ్వగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77,880గా ఉంది. మరోవైపు వెండి కూడా బంగారం బాటలో నడుస్తోంది. గత రెండు రోజులుగా వెండి రేట్లు రూ. 4100 మేరకు తగ్గాయి. హైదరాబాద్, కేరళ, చెన్నైలో కిలో వెండి రూ. 99,990లుగా నమోదవ్వగా.. ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు, ముంబైలో కేజీ వెండి ధర రూ. 92,400లుగా కొనసాగుతోంది.




# ప్రజల జీవనోపాధులపై కేంద్రం దాడి

న్యూఢిల్లీ: రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ ప్రజల జీవనోపాధులపై అనునిత్యం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దాడి చేస్తోందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ విమర్శించారు. సిపిఎం రాజస్థాన్ రాష్ట్ర 24వ మహాసభలో ఆమె ప్రసంగించారు. హనుమాన్‌నగర్‌లో సీతారాం ఏచూరి నగర్, బ్రిజ్‌లాల్ బదు మంచ్, బిజ్లా సింగ్ ఆడిటోరియంలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ మహాసభలో ఆమె మాట్లాడుతూ.. 2024 లోక్‌సభ ఎన్నికల్లో నేర్చుకున్న గుణపాఠాలను విస్మరించి, ఆర్‌ఎస్‌ఎస్ విభజన రాజకీయాలను ముందుకు తీసుకెళ్లడంపైనే బిజెపి దృష్టి నిలిపిందని విమర్శించారు. ప్రార్థనా స్థలాల (ప్రత్యేక నిబంధనలు) చట్టం -1991కి విరుద్ధంగా దేశవ్యాప్తంగా అనేక చోట్ల ముస్లింలు, ఇతర మైనార్టీలకు చెందిన ప్రార్థనా స్థలాల ప్రాంగణాల్లో హిందూ ఆలయాల ఆనవాళ్లు ఉన్నాయన్న ప్రచారంతో సంఘ్ పరివార్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని, మత వైషమ్యాలను రెచ్చగొడుతోందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సహా రాజ్యాంగ పదవుల్లో ఉన్న బిజెపి నేతలు, దానితో అనుబంధమున్న అనేక మంది ప్రజలను విభజన రాజకీయాల చట్రంలో బంధించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగంపై నీతులు వల్లె వేస్తున్న ప్రధాని మోడీకి కార్చిచ్చులా హింసాకాండతో రగులిపోతున్న మణిపుర్‌ను సందర్శించే తీరిక లేకపోవడం సిగ్గుచేటు అని బృందాకరత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సహజ వనరులను, జాతి సంపదను బడా కార్పొరేట్ మిత్రులకు కట్టబెట్టి..దేశాన్ని మాంద్యం దిశగా దేశాన్ని నెట్టేస్తున్నారని తప్పుబట్టారు. వినాశకరమైన కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లే ప్రజలు సమస్యల వలయంలో చిక్కుకున్నారని, వీటి పరిష్కారం కోసం విశాల ప్రతిఘటనా పోరాటాలే మార్గమని ఆమె పిలుపునిచ్చారు. మహాసభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు విజు కృష్ణన్ కూడా ప్రసంగించారు.

# 'జమిలి' బిల్లులపై వెనక్కి తగ్గిన కేంద్రం

న్యూఢిల్లీ : జమిలి ఎన్నికలకు సంబంధించి లోక్‌సభలో సోమవారం రెండు బిల్లులు ప్రవేశపెట్టాలని నిర్ణయించిన నరేంద్ర మోడీ ప్రభుత్వం గంటల వ్యవధిలోనే వెనక్కి తగ్గింది. ఈ వారం చివరలో ఈ బిల్లులు సభ ముందుకు వచ్చే అవకాశం ఉన్నదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇతర కార్యక్రమాలు చేపట్టడానికి ముందు గ్రాంట్లకు సంబంధించిన తొలి అనుబంధ డిమాండ్లకు సభ ఆమోదం పొందాలని ప్రభుత్వం భావిస్తోందని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నదని ఆ వర్గాలు వివరించాయి. ఈ నెల 20న పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగుస్తాయి. లోక్‌సభకు, రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదనను అనేక ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. బిల్లులను ప్రవేశపెట్టే దశలోనే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయాలని ఆ పార్టీలు యోచిస్తున్నాయి. సోమవారం చేపట్టబోయే సభా కార్యక్రమాలను లోక్‌సభ వెబ్‌సైటులో ప్రచురించారు. దీని ప్రకారం మధ్యాహ్నం 12 గంటల తర్వాత న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లును, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లును సభలో ప్రవేశపెట్టాల్సి ఉంది. జమిలి ఎన్నికల నిర్వహణకు వీలుగా ఈ రెండు బిల్లులను రూపొందించారు.

అయితే ఆశ్చర్యకరంగా కొన్ని గంటల వ్యవధిలోనే ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. దిగువ సభ వెబ్‌సైటులో సవరించిన సభా కార్యక్రమాలను పోస్ట్ చేశారు. తొలుత ప్రచురించిన కార్యకలాపాల జాబితా ఉండి ఈ రెండు బిల్లులను తొలగించారు. బిల్లులను ముందుగా సభలో ప్రవేశపెట్టి, ఆ తర్వాత సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపుతారని తొలుత వార్తలు వచ్చాయి. సభలో చేపట్టే కార్యక్రమాల నుండి ఈ రెండు బిల్లులను తొలగించినప్పటికీ నిబంధనల ప్రకారం అనుబంధ జాబితా ద్వారా వాటిని ప్రభుత్వం సోమవారం సభలో ప్రవేశపెట్టవచ్చు.

# అంగన్‌వాడీలపై మోయలేని పని భారం !

న్యూఢిల్లీ : ప్రాథమిక విద్యాభ్యాసానికి ముందు అంటే ఒకటవ తరగతిలో చేరడానికి ముందే చిన్నారుల సంరక్షణ, విద్య (ఈసీసీఈ)పై జాతీయ విద్యా విధానం-2020 దృష్టి సారించింది. ఈ విధానాన్ని గతంలో ఎన్నడూ అనుసరించలేదు. చిన్నారుల వయసు ఆరు సంవత్సరాలకు చేరకముందే వారి మెదడు 85 శాతం మేర వృద్ధి చెందుతుంది. ఓ చిన్నారి ఆలోచనలు, మేధస్సు, భావోద్వేగ వృద్ధికి ఆ వయసు అత్యంత కీలకమైనదని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే ప్రీ-ప్రైమరీ తరగతులను (గ్రేడ్-1కి ముందు) ప్రభుత్వ పరిధిలో చేర్చారు. పాఠశాల విద్యను పూర్తిగా ప్రక్షాళన చేయడానికి వీలుగా తరగతులను నాలుగు స్థాయిలుగా విభజించాలని నేషనల్ కరికులమ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్‌సీఎఫ్) సూచించింది. అందుకోసం 5o3o3o4 ఫార్ములాను రూపొందించింది. ఇందులో మొదటి ఐదు సంవత్సరాలను ఫౌండేషన్ దశ అంటారు. ఈ దశలో మూడు నుండి ఎనిమిది సంవత్సరాల వయసున్న చిన్నారులు ఉంటారు. సమీప భవిష్యత్తులో ప్రామాణికీకరణకు, ప్రైవేటు ప్రీ-స్కూల్స్ క్రమబద్ధీకరణకు కూడా ఇది బాటలు వేస్తుంది. ఈ దశలో అంగన్‌వాడీలను, ప్రాథమిక పాఠశాలలను భాగస్వాములను చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఆటలతో కూడిన విద్యను నేర్పడం ఈ దశ ప్రత్యేకత. అంగన్‌వాడీ కేంద్రాలకు ఈ విషయంలో ఎక్కువ బాధ్యత అప్పగిస్తారు. అందుకోసం అంగన్‌వాడీ కార్యకర్తలకు అవసరమైన శిక్షణ అందిస్తారు. ఆ దిశగా ప్రభుత్వం పలు చర్యలను ప్రకటించింది.

# శివసేన (షిండే వర్గం)లో లుకలుకలు..

ముంబయి : మహారాష్ట్రలోని శివసేన (షిండే వర్గం)లో లుకలుకలు ప్రారంభమయ్యాయి. మంత్రి పదవి దక్కకపోవడంతో అసంతృప్తికి గురైన ఆ పార్టీ ఎమ్మెల్యే నరేంద్ర భోండేకర్ సోమవారం పార్టీ పదవికి రాజీనామా చేశారు. ప్రస్తుతం ఆయన శివసేన (షిండే వర్గం)డిప్యూటీ నేతగా, విదర్భ పార్టీ కోఆపరేటివ్‌గా వ్యవహరిస్తున్నారు. భండారా-పావని నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయన పార్టీ పదవికి రాజీనామా చేసినప్పటికీ ఎమ్మెల్యేగా కొనసాగుతుండటం గమనార్హం.మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆయనకు మంత్రి పదవిని ఇస్తామని పార్టీ హామీ ఇచ్చింది. అయితే, ఆదివారం జరిగిన కేబినెట్ విస్తరణలో ఆయనకు చోటు దక్కలేదు. దీంతో ఆయన అసంతృప్తికి గురైనట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. పార్టీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఏక్‌నాథ్ షిండే, ఉదరు సామంత్, ఏక్‌నాథ్ షిండే కుమారుడు శ్రీకాంత్ షిండేకు సందేశాలు పంపినట్లు పేర్కొన్నాయి.ఫడ్నవీస్ ప్రభుత్వంలో ఉదరు సామంత్‌కు మంత్రి పదవి దక్కింది. మొత్తం 39 మంది నిన్న మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. వీరిలో 19 మంది బిజెపికి చెందినవారు కాగా, 11 మంది శివసేన (షిండే వర్గం), 9 మంది ఎన్‌సిపి (అజిత్ పవార్ వర్గం) నేతలు ఉన్నారు. ఫడ్నవీస్, డిప్యూటీ సిఎం ఏక్‌నాథ్ షిండేలతో కలిపి కేబినెట్ బెర్తుల సంఖ్య 42కు చేరింది.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

# గుంటూరు జిల్లా తెనాలి యువతి మృతి

అమెరికా : అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గుంటూరు జిల్లా తెనాలికి చెందిన యువతి మృతి చెందిన ఘటన గత శుక్రవారం రాత్రి జరిగింది. గుంటూరు జిల్లా తెనాలికి చెందిన వ్యాపారి గణేష్, రమాదేవి దంపతుల కుమార్తె నాగశ్రీ వందన పరిమళ (26) ఉన్నత చదువుల కోసం 2022 డిసెంబర్‌లో అమెరికాకు వెళ్లారు. అక్కడ టెన్నెసీ రాష్ట్రంలోని ఒక యూనివర్శిటీలో ఎంఎస్ చదువుతోంది. గత శుక్రవారం రాత్రి ఆమె తన స్నేహితులతో కలిసి కారులో వెళుతుండగా, రాక్‌వుడ్ ఎవెన్యూ సమీపంలో ట్రక్ వెనుక నుంచి కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అయింది. నాగశ్రీ వందన పరిమళతో పాటు స్నేహితులకు కూడా తీవ్రగాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. నాగశ్రీ వందన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ ప్రమాదంలో నాగశ్రీ వందన స్నేహితులు నికిత్, పవన్ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో నికిత్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండగా, పవన్ పరిస్థితి మాత్రం విషమంగా ఉందని తెలిసింది. కుమార్తె మృతి చెందినట్లు నాగ శ్రీ వందన తల్లిదండ్రులకు ఫోన్ రావడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. తల్లిదండ్రులు రోదిస్తున్నారు. నాగ శ్రీ వందన మృతితో స్వస్థలం తెనాలిలోని వారి నివాసం ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. యువతి మృతి దేహాన్ని స్వస్థలానికి వీలైనంత త్వరగా పంపించేందుకు తానా సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# అమెరికా, చైనా మధ్య శాస్త్రీయ సహకార ఒప్పందం పునరుద్ధరణ

బీజింగ్: అమెరికా, చైనాలు తమ మధ్య శాస్త్రీయ, సాంకేతిక సహకార ఒప్పందాన్ని మరో ఐదేళ్ల పాటు పునరుద్ధరించుకున్నాయి. ఇరు దేశాల మధ్య తీవ్రమైన ఆర్థిక, రాజకీయ ఘర్షణ వాతావరణం నెలకొందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ ఒప్పందం పునరుద్ధరణతో వాటిని ఖండించినట్లయింది. అయితే ఈ ఒప్పందంపై తొలిసారిగా 1979లో ఇరు దేశాలు సంతకం చేశాయి. తరువాత నుంచి ప్రతీ ఐదేళ్లకు ఈ దీన్ని పునరుద్ధరిస్తున్నారు. గగన తలంపై బెలూన్ కాల్చివేత, తైవాన్ అధ్యక్షులు-అమెరికా స్పీకర్ మధ్య భేటీ వంటి సందర్భాల్లోనూ ఈ ఒప్పందాన్ని పునరుద్దరించారు. శాస్త్రీయ పరిశోధనలు, వాతావరణ మార్పులు, ఫెంటానిల్ అక్రమ రవాణా, సింథటిక్ డ్రగ్ వంటి విస్తృత రంగాల్లో అమెరికా, చైనా మధ్య సహకారం కోసం ఈ ఒప్పందం కుది రింది. పునరుద్ధరించిన తాజా ఒప్పందంలో భద్రత, వివాదాల పరిష్కా రానికి సంబంధించిన నిబంధనలను బలోపేతం చేసినట్లు, అలాగే మేథో సంపత్తిని రక్షించే నిబంధనలను జత చేసినట్లు అధికారులు తెలిపారు.

# సిరియాపై ఆంక్షలను ఉపసంహరించండి

తమ దేశంపై విధించిన ఆంక్షలను ఉపసంహరించుకోవాలని పాశ్చాత్య దేశాలకు ఐరాసలో సిరియా ప్రత్యేక రాయబారి గీర్ ఫెడర్సెన్ ఆదివారం విజ్ఞప్తి చేశారు. దేశంలో బషర్ అసాద్ పాలన ముగిసిన నేపథ్యంలో 'ఆంక్షలను అతి త్వరలోనే ఎత్తివేస్తారని కోరుకుంటున్నాం. తద్వారా సిరియా నిర్మాణాన్ని చేపట్టగలం' అని ఆదివారం ఇక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో గీర్ ఫెడర్సెన్ తెలిపారు. అస్సాద్ ప్రభుత్వం నేలకూలిన తరువాత ఏర్పాటైన తాత్కాలిక ప్రభుత్వంతో సమావేశం కోసం డమాస్కస్‌కు గీర్ ఫెడర్సెన్ వచ్చారు. తొలిసారిగా స్వదేశం వచ్చిన నేపథ్యంలో గీర్ ఫెడర్సెన్ విలేకరులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. తమదేశస్థులంతా రాజకీయంగా ఐక్యంగా ఉండి అభివృద్ధిలో పంచుకుంటారని చెప్పారు. అలాగే యుద్ధ సమయంలో జరిగిన నేరాల్లో బాధితులకు న్యాయం, జవాబుదారీతనం ఉండాలని పిలుపునిచ్చారు. సిరియాకు మానవతావాద సహాయాన్ని వేగవంతం చేయాలని అంతర్జాతీయ సమాజాన్ని కోరారు. అంతర్యుద్ధం, తిరుగుబాటు వంటి కారణాలతో 2011 నుంచి సిరియాపై అమెరికా, యూరోపియన్ యూనియన్, ఇతర దేశాలు కఠినమైన ఆంక్షలను అమలు చేస్తున్నాయి.

# పెరిగిన శబరిమల ఆదాయం

శబరిమల : మండల కాలం 30 రోజుల తర్వాత శబరిమల ఆదాయం గతంతో పోలిస్తే 22 కోట్ల రూపాయలు పెరిగిందని ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు ప్రెసిడెంట్ పిఎస్ ప్రశాంత్ తెలిపారు. శనివారం వరకు 163,89,20,204 ఆర్జించబడిందని తెలిపారు. గతేడాది ఇదే సమయానికి రూ.141,12,97,723 ఆదాయం వచ్చిందని,

గతేడాది కంటే ఈసారి రూ.22,76,22,481 అదనపు ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. అరవణ టర్నోవర్ రూ.82,67,67,050, గతేడాది కంటే రూ.17,41,19,730 పెరిగిందన్నారు. యాత్రికుల సంఖ్య కూడా పెరుగుతోందని, శనివారం వరకు 22,67,956 మంది యాత్రికులు దర్శించుకున్నారని పేర్కొన్నారు. గతేడాది కంటే 4,51,043 మంది యాత్రికులు పెరిగారని తెలిపారు. యాత్రికుల సంఖ్య, ఆదాయం పెరగడం కూడా ప్రభుత్వం, దేవస్వం బోర్డు, పోలీసులు సంయుక్తంగా చేపట్టిన సన్నాహక విజయమేనని తెలిపారు. ఈ పాదయాత్రలో మీడియా సపోర్ట్ కూడా బాగానే ఉందని, ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారని తెలిపారు.



# బంగ్లాదేశ్ ఎన్నికలపై యూనస్ కీలక ప్రకటన

ఢాకా : బంగ్లాదేశ్ ఎన్నికలపై ఆ దేశ తాత్కాలిక నేత ముహమ్మద్ యూనస్ సోమవారం కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది చివరలో గాని, 2026 ప్రారంభంలో గాని బంగ్లాదేశ్ సార్వత్రిక ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉందని అన్నారు. జాతినుద్దేశించి సోమవారం టెలివిజన్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల తేదీలను 2025 చివరినాటికి లేదా 2026 ప్రథమార్థంలో నిర్ణయించవచ్చని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు పలు ఎన్నికల సంస్కరణలు చేపట్టాల్సి వుందని అన్నారు. లోపరహిత ఓటరు జాబితా వంటి కనీస సంస్కరణలతో ఎన్నికలను నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు అంగీకరిస్తే.. 2025 నవంబర్ నెలాఖరులోగా ఎన్నికలు నిర్వహించవచ్చని అన్నారు. ఎన్నికల సంస్కరణల పూర్తి జాబితాను క్లియర్ చేయాలంటే మరికొన్ని నెలలు ఆలస్యం కావచ్చని అన్నారు. ఎన్నికల నిర్వహణపై యూనస్‌పై ఒత్తిడి పెరుగుతుండటంతో ఈ వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల తిరుగుబాటుతో ఈ ఏడాది ఆగస్టులో బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా దేశాన్ని విడిచిపారిపోయిన సంగతి తెలిసిందే. అనంతరం నోబెల్ బహుమతి గ్రహీత యూనస్ బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వానికి ప్రధాన సలహాదారుగా నియమితులయ్యారు.

# సిరియాపై ఆంక్షలను ఉపసంహరించండి



డమాస్కస్ : తమ దేశంపై విధించిన ఆంక్షలను ఉపసంహరించుకోవాలని పాశ్చాత్య దేశాలకు ఐరాసలో సిరియా ప్రత్యేక రాయబారి గీర్ ఫెడర్సెన్ ఆదివారం విజ్ఞప్తి చేశారు. దేశంలో బషర్ అసాద్ పాలన ముగిసిన నేపథ్యంలో 'ఆంక్షలను అతి త్వరలోనే ఎత్తివేస్తారని కోరుకుంటున్నాం. తద్వారా సిరియా నిర్మాణాన్ని చేపట్టగలం' అని ఆదివారం ఇక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో గీర్ ఫెడర్సెన్ తెలిపారు. అస్సాద్ ప్రభుత్వం నేలకూలిన తరువాత ఏర్పాటైన తాత్కాలిక ప్రభుత్వంతో సమావేశం కోసం డమాస్కస్‌కు గీర్ ఫెడర్సెన్ వచ్చారు. తొలిసారిగా స్వదేశం వచ్చిన నేపథ్యంలో గీర్ ఫెడర్సెన్ విలేకరులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. తమదేశస్థులంతా రాజకీయంగా ఐక్యతతో అభివృద్ధిలో పంచుకుంటారని చెప్పారు. అలాగే యుద్ధ సమయంలో జరిగిన నేరాల్లో బాధితులకు న్యాయం, జవాబుదారీతనం ఉండాలని పిలుపునిచ్చారు. సిరియాకు మానవతావాద సహాయాన్ని వేగవంతం చేయాలని అంతర్జాతీయ సమాజాన్ని కోరారు. అంతర్యుద్ధం, తిరుగుబాటు వంటి కారణాలతో 2011 నుంచి సిరియాపై అమెరికా, యూరోపియన్ యూనియన్, ఇతర దేశాలు కఠినమైన ఆంక్షలను అమలు చేస్తున్నాయి.

# దక్షిణ కొరియా అధ్యక్షుడికి బిడెన్ ఫోన్



వాషింగ్టన్ : యూన్ సుక్ యెయోల్ అభిశంసన తర్వాత తాత్కాలిక అధ్యక్షుడిగా మారిన ప్రధాన మంత్రి హాన్ డక్-సూతో శనివారం అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ దక్షిణ కొరియాతో యుఎస్ సంబంధాల బలాన్ని నొక్కి చెప్పారు. హాన్ డక్-సూకు ఫోన్ చేసి మాట్లాడారు. తాత్కాలిక ప్రెసిడెంట్ హాన్ పదవీకాలంలో ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, శ్రేయస్సు కోసం కూటమి కొనసాగుతుందని అధ్యక్షుడు బిడెన్ తన విశ్వాసాన్ని వ్యక్తం చేశారని వైట్ హౌస్ కాల్ రీడౌట్‌లో తెలిపింది. కొరియా రిపబ్లిక్‌లో ప్రజాస్వామ్యం యొక్క పునరుద్ధరణ, చట్ట పాలనకు అధ్యక్షుడు బిడెన్ తన ప్రశంసలను వ్యక్తం చేశారని తెలిపారు.రిపబ్లిక్ ఆఫ్ కొరియా ప్రజలకు యునైటెడ్ స్టేట్స్ యొక్క ఉక్కుపాదం గల నిబద్ధతను పునరుద్ఘాటించారు. దక్షిణ కొరియా చట్టసభ సభ్యులు యూన్‌ని క్లుప్తంగా మార్షల్ లా ప్రకటించడంపై అభిశంసనకు శనివారం ఓటు వేశారు. ఇది దశాబ్దాలుగా దేశాన్ని అత్యంత దారుణమైన రాజకీయ గందరగోళంలోకి నెట్టింది. యూన్‌ను పదవి నుండి శాశ్వతంగా తొలగించాలా వద్దా అనే దానిపై రాజ్యాంగ న్యాయస్థానం చర్చిస్తున్నందున టెక్నోక్రాట్ హాన్ తాత్కాలిక నాయకుడిగా అడుగుపెట్టారు.

# దక్షిణ కొరియా అధ్యక్షులు యూన్ సుక్ యోల్ అభిశంసన



సియోల్ : దక్షిణ కొరియా అధ్యక్షులు యూన్ సుక్ యోల్‌పై శనివారం ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానం ఆమోదం పొందింది. జాతీయ అసెంబ్లీ ఈ తీర్మానాన్ని 204-85తో ఆమోదించింది. దీంతో యూన్ సుక్ యోల్ అధ్యక్ష అధికారాలు, విధులను తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రధానమంత్రి హున్ డక్ సూ అధ్యక్ష అధికారాలను స్వీకరించారు. యూన్‌ను అధ్యక్షుడిగా తొలగించాలా.. లేదా అధికారాలను పునరుద్ధరించాలా అనే విషయాన్ని రాజ్యాంగ న్యాయస్థానం నిర్ధారించేందుకు 180 రోజుల గడువు ఉంటుంది. యూన్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తే నూతన అధ్యక్షున్ని ఎన్నుకోవ డానికి 60 రోజుల్లో జాతీయ ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుంది. శనివారం తీర్మానం ఆమోదం పొందడంతో అభిశంసనకు గురైన మూడో దక్షిణ కొరియా అధ్యక్షుడిగా యూన్ నిలిచారు. 2004లో రో%ఎ% మూ హ్యున్, 2016లో పార్క్ గ్యున్ హై అభిశంసనకు గురయ్యారు. శనివారం యూన్‌పై అభిశంసన తీర్మానం ఆమోదం పొందగానే పార్లమెంట్ సమీపంలో వేలాదిమంది ప్రజలు ఆనందోత్సా హాలతో నినాదాలు చేశారు. బ్యానర్లు, ప్లకార్డులు ప్రదర్శించారు. 'మేం రాజ్యాంగ క్రమాన్ని పరిరక్షించాం' అని నినాదాలు చేశారు. అభిశంసన తీర్మానం ఆమోదం తరువాత యూన్ ఒక ప్రకటన విడుదల చేశారు. తన అధికారాన్ని ఎప్పటికీ వదులుకోనని తెలిపారు. ప్రస్తుత పరిస్థితిని తన అధ్యక్ష పదవికి తాత్కాలిక విరామంగా పేర్కొన్నారు. ఈ నెల 3న సైనిక పాలన విధించడంతో యూన్‌పై దేశవ్యాప్తంగా విమర్శలు ప్రారంభమయ్యాయి.

## గర్భంలో ఉన్న బిడ్డ మెదడు చురుకుదనం కోసం...?

ఏ స్త్రీ అయినా సరే గర్భం దాల్చినప్పటి నుంచి కడుపులో ఉన్న తన బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని ఎన్నో పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకుంటుంది. అలాగే తను తీసుకునే ప్రతి ఆహారం పై శ్రద్ధ వహిస్తుంది. లోపల ఉన్న బిడ్డకు ఎటువంటి ఇబ్బంది కలగ కుండా చాలా జాగ్రత్తలు ఆరోగ్య నియమాలు పాటిస్తుంది. ఎక్కువగా బిడ్డ పై ప్రభావం పడేది మన ఆహార లోపాల వల్లనే.

## ఊపిరి సరిగ్గా తీసుకోలేకపోతున్నారా? బాదం పప్పుల్ని?



పొట్టలో నొప్పి, ఊపిరి సరిగా తీసుకోలేకపోతున్నా, ఆహారం సరిగా జీర్ణం కావట్లేదని అనిపించినా బాదం పప్పుల్ని ఆహారంలో భాగం చేసుకోవాలి. శ్వాస సమస్యలతో ఇబ్బందిపడేవారు రోజూ 10 నుంచి పదహేను బాదం పప్పుల్ని తీసుకోవాలి. ఆరోగ్యంగా వున్నవారు మాత్రం రోజుకు ఐదు బాదం పప్పులు తీసుకుంటే సరిపోతుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. జుట్టు తెల్లబడిపోవడం, చర్మంపై ముడతల వంటివి వస్తుంటే రోజూ ఐదేసి బాదం పప్పుల్ని తీసుకోవాల్సి వుంటుంది. ఎందుకంటే... వాటిలోని మాంగనీస్... కొల్లాజెన్ అనే పదార్థం ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. అది మన చర్మాన్ని కోమలంగా, అందంగా, ముడతలు లేకుండా చేస్తుంది. బాదంలలో యాంటీఆక్సిడెంట్స్, నీటిలో కరిగే ఫ్యాట్స్, మెగ్నీషియం, కాపర్ వంటివి ఉంటాయి. ఇవి రక్త నాళాల్లో కొవ్వును తరిమికొడతాయి. ఫలితంగా రక్త సరఫరా బాగా జరుగుతుంది. అలా జరిగినప్పుడు గుండెకు మేలు జరుగుతుంది. చెడు కొలెస్ట్రాల్ మన శరీరంలోంచి తరిమికొట్టాలంటే.. రోజుకు పది బాదం పప్పుల్ని తీసుకుంటే సరిపోతుంది. అంతేకాకుండా.. . ముఖ్యంగా జుట్టును ఒత్తుగా, గట్టిగా, బలంగా వుంచుతాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

# బరువు, పొట్ట తగ్గించ్చుకోవటానికి ఈ రసాన్ని తాగండి



ఈ రోజుల్లో చాలా మందికి బరువు తగ్గడం, పొట్ట తగ్గడం అన్నవి పెద్ద సమస్యలవుతున్నాయి. ఐతే.. ఫైబర్, ముఖ్యమైన పోషకాలతో ఉండే చెరుకు రసం మన బరువు తగ్గించగలదు. ముఖ్యంగా పొట్ట చుట్టూ పేరుకునే కొవ్వును కరిగిస్తుంది. అంతేకాదు ఇందులోని ఫ్లైవనాయిడ్స్, పాలీఫెనోలిక్ కాంపౌండ్లు, యాంటీ ఆక్సిడెంట్లు మనలో వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి. వ్యాధులు రాకుండా చేస్తాయి. రోజూ ఓ గ్లాస్ చెరుకు రసం తాగేయాలి. ఇందులో ఫైబర్ తోపాటు... ప్రోటీన్లు, పొటాషియం, కాల్షియం, ఐరన్, జింక్, అమైనా యాసిడ్లు ఉంటాయి.

చెరుకు రసంలో కేలరీలు తక్కువగా ఉంటాయి. 220 గ్రాముల చెరుకు రసంలో... 180 కేలరీల శక్తి ఉంటుంది. పంచదార 30 గ్రాములు మాత్రమే ఉంటుంది. మన శరీరంలో అనవసరంగా ఉండే ఒఆఆ కొలెస్ట్రాల్, ట్రైగ్లిసెరైడ్స్‌ని కరిగిస్తుంది. వీటి వల్లే మనం బరువు పెరుగుతూ ఉంటాం. ఇవి మన శరీరంలో పెరిగే కొద్దీ... గుండె సంబంధిత జబ్బులు వచ్చే ప్రమాదం పెరుగుతూ ఉంటుంది. కాబట్టి... ఈ కొలెస్ట్రాల్‌ను కరిగించుకోవాల్సిందే. చెరుకు రసంలోని ఫైబర్ (పీచు పదార్థం)... కొవ్వును కరిగిస్తుంది. ఇది పొట్ట చుట్టూ ఉండే బెల్లీ ఫ్యాట్ అంతు చూస్తుంది. రోజూ గ్లాస్ చెరుకు రసం తాగితే... మన శరీరాన్ని అది ఆటోమేటిక్‌గా క్లీన్ చేస్తుంది. అనవసర వ్యర్థాల్ని బయటకు పంపేస్తుంది. ఇలా రెగ్యులర్‌గా జరిగే ప్రక్రియ వల్ల బరువు తగ్గిపోతారు. పొట్ట చుట్టూ ఉండే రింగు లాంటి కొవ్వు కూడా తగ్గిపోతుంది.

చెరుకు రసం వల్ల ఇంకా చాలా ప్రయోజనాలున్నాయి. మన కిడ్నీలు, లివర్ బాగా పనిచేస్తాయి. చాలా రోగాలు నయమవుతాయి. కాన్సర్, జాండీస్ లాంటివి కూడా తగ్గుతాయి. చెరుకు రసంలోని పొటాషియం... మన జీర్ణ వ్యవస్థ బాగా పనిచేసేలా చేస్తుంది. చెరుకు రసంలోని గ్లిసెమిక్ ఇండెక్స్... మన బ్లడ్ షుగర్ లెవెల్స్‌ని రెగ్యులేట్ చేస్తుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు కూడా కొద్ది మొత్తంలో చెరుకు రసం తీసుకుంటే ప్రయోజనం ఉంటుంది. చెరుకు రసం ముసలి తనం రాకుండా కూడా చేస్తుంది. చర్మాన్ని కాపాడుతుంది. మొటిమలు, మచ్చల్ని తగ్గిస్తుంది. ఎముకలు, దంతాలు కూడా చక్కగా ఉంటాయి. ఐతే... రోజుకు ఒక గ్లాస్ మాత్రమే తాగితే మంచిది. తియ్యగా ఉంటుంది కదా అని ఎక్కువ చెరుకు రసం తాగితే... అందులో షుగర్ వల్ల... బరువు పెరిగే ప్రమాదం కూడా ఉంటుంది

# మీ ఒంట్లో వేడి అలా తగ్గిపోతుంది...?



ఏకాకంలోనైనా దొరికేవి నిమ్మకాయలు. అయితే వేసవి కాలంలో అయితే ఇవి మరింతగా వస్తాయి. వీటి వాడకం కూడా ఆ కాలంలోనే ఎక్కువగా ఉంటుంది. అయితే ప్రస్తుత చలికాలంలో కూడా నిమ్మకాయను ఆహారాపదార్థాల్లో వాడితే ఎంతో మంచిదట. వీటిలో సి విటమిన్ పుష్కలంగా ఉంటుందట. ప్రతిరోజూ పొద్దునే పరగడుపున ఒక నిమ్మకాయ రసం గ్లాసుడు నీళ్ళలో కలుపుకుని కొంచెం తేనె వేసుకుని తాగితే అధిక బరువు తగ్గుతారట. రోజంతా ఉత్సాహంగా చలాకీగా ఉంటారని చెబుతున్నారు ఆయుర్వేద నిపుణులు. నిమ్మకాయ వల్ల నోటి అరుచి, పైత్యం తగ్గుతాయి. రోజూ నిమ్మకాయ తినడం వల్ల శరీరంలో ఉండే అధిక వేడి తగ్గుతుందట. పల్చగా వేసిన మజ్జిగలో కొంచెం ఉప్పు, నిమ్మరసం కలుపుకుని తాగితే ఒంట్లో వేడి పూర్తిగా తగ్గిపోతుందట. నిమ్మకాయలు అధికంగా దొరికే కాలంలో పది నిమ్మకాయలను రసం పిండి దాంట్లో వందగ్రాముల అల్లం చిన్న చిన్న ముక్కలుగా చేసి వేయాలట. అలాగే సరిపడినంత ఉప్పు, జీలకర్ర కూడా నిమ్మరసంలో కలపాలట. వాటిని మూడురోజుల పాటు అలాగే ఉంచిన తరువాత రసంతో పాటే అల్లం ముక్కలను ఎండబెట్టాలట. వీటిని ఒక సీసాలో వేసుకుని నోరు వికారంగా ఉన్నప్పుడు ఒక అల్లం ముక్కను నోట్లో వేసకుంటే వికారం తగ్గిపోతుందట. నిమ్మకాయలు అధికంగా దొరికే రోజుల్లో నిమ్మరసంతో షర్బత్ తయారుచేసుకుని నిల్వ చేసుకోవాలట. ఒక గ్లాసుడు నిమ్మకాయల రసానికి రెండు గ్లాసుల పంచదార తీసుకోవాలట. పంచదారలో గ్లాసుడు నీళ్ళు పోసి లేత పాకం పెట్టాలట. పాకం చల్లారాక నిమ్మరం కొంచెం ప్రిజర్వేటివ్ లెమన్ ఎసెన్సు వేసి బాగా కలపాలట. ఆ తరువాత వడకట్టి సీసాలో పోసుకుంటే షర్బత్ రెడీ అవుతుందట. ఇలా నిమ్మరసం ఆరోగ్యానికి ఎంతో మేలు అంటున్నారు ఆయుర్వేద నిపుణులు.

# క్యాన్సర్ పేషంట్స్‌కి గుడ్‌న్యూస్... ఏమిటంటే?



రోజూ వాకింగ్ చేయడం ఆరోగ్యానికి చాలా మంచిది. వాకింగ్ చేయడం వల్ల శరీరంలో రక్త ప్రసరణ చాలా బాగా జరుగుతుంది. అంతేకాదు ఎన్నో జబ్బుల నుంచి తప్పించుకోవచ్చు కూడా బిపి, షుగర్ లాంటివి కూడా మీ ధరకి చేరవు. అలాగే ఈ మధ్య చాలా మందిలో మోకాళ్ళ నొప్పులు సహజంగా కనిపిస్తున్నాయి. అయితే ఆ మోకాళ్ళ నొప్పులు వచ్చాక డాక్టర్లు చెప్పే ఒకే ఒక చిట్కా కుదిరినంత వరకు వాకింగ్ చేయండి అని అలా చేసేకంటే ముందుగానే రోజుకు కనీసం ఒక అరగంట అయినా సరే వాకింగ్ చేయడం వల్ల ఇలాంటివన్నీ మీ ధరి చేరవు.

అంతేకాక వారానికి రెండున్నర గంటలు లేదా రోజుకు దాదాపు 20 నిమిషాలు పైగా వేగంగా నడిస్తే ఏడు రకాల క్యాన్సర్ల ముప్పు నుంచి తప్పించుకోవచ్చని తాజా అధ్యయనం వెల్లడించింది. ఈ తరహా వ్యాయామంతో స్త్రీ, పురుషులు లివర్ క్యాన్సర్ ముప్పును 18 శాతం, మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్ ముప్పు 6 శాతం మేర తగ్గుతుందని పరిశోధకులు తెలిపారు. వారానికి ఏడు గంటల పాటు వేగంగా నడిస్తే ఈ ముప్పు 10 శాతం తగ్గుతుందని తేల్చారు. వారానికి రెండున్నర గంటల పాటు వేగంగా నడిస్తే కిడ్నీ క్యాన్సర్ ముప్పును 11 శాతం, ఐదుగంటల వ్యాయామంతో 17 శాతం మేర ఈ ముప్పును తగ్గించవచ్చని వెల్లడించారు. బ్రిస్క్ వాకింగ్ చేసే పురుషుల్లో జీర్ణవాహిక క్యాన్సర్ ముప్పు 14 శాతం మేర తగ్గినట్టు గుర్తించారు.

ఇక స్త్రీ, పురుషులిద్దరిలో బ్లడ్ క్యాన్సర్ ముప్పు 19 శాతం తగ్గినట్టు వెల్లడైంది. వ్యాయామంతో బరువు తగ్గడం ద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయని, చురుకైన వ్యక్తులు వ్యాయామం చేయడం ద్వారా కొన్ని రకాల క్యాన్సర్లను నియంత్రించుకోగలుగుతారని ఈ ఫలితాలు వెల్లడించాయని పరిశోధకులు తెలిపారు. 7.5 లక్షల మందిపై పదేళ్ల పాటు పరిశోధనలు చేపట్టిన అనంతరం ఈ అవగాహనకు వచ్చినట్టు అమెరికన్ క్యాన్సర్ సొసైటీకి చెందిన సహ రచయిత డాక్టర్ అల్ఫా పటేల్ వెల్లడించారు. వేగంగా నడవటం వంటి సరళమైన వ్యాయామంతో పలు రకాల క్యాన్సర్ల ముప్పును నిరోధించవచ్చని పరిశోధనలో వెల్లడవడం నిజంగా అద్భుత ఫలితమేనని పరిశోధకులు విశ్లేషించారు. అయితే ఒక్క క్యానర్ మాత్రమే కాక వాకింగ్ అనేది మానవ శరీరానికి సర్వరోగ నివారిణి అని చెప్పవచ్చు. వేగంగా నడిస్తే మన శరీరంలోంచి వచ్చే చమట చాలా రోగాల నుంచి మనల్ని కాపాడుతుంది.

## వేరుశనగలు ఇలా తింటే ఎన్ని ప్రయోజనాలో తెలుసా..?



వేడి వేడి వేరు శనగలంటే అందరూ ఇష్టపడుతారు. కాలక్షేపం కోసం చిరు వ్యాపారుల నుంచి కొనుగోలు చేసి తినడం చాలా ఉత్తమం. ప్రధానంగా వంటల్లో వేరుశనగ నూనెను అమితంగా వాడుతారు. ఇక పేదోడి జీడిపప్పుగా పేరొంది అందరికీ అందుబాటులో ఉన్న వేరుశనగలో పుష్కలమైన పోషకాలు ఉన్నాయి. వేరు శనగల్లో ఎక్కువగా ఉండే విటమిన్ ఇ, సిలీనియం, ఫైబర్, జింక్ శరీర సౌందర్యానికి కావలసిన హార్మోన్ల ఉత్పత్తి చేయడానికి ఉపయోగపడతాయి. రక్త ప్రసరణను మెరుగు చేసి మంచి ఆరోగ్యంతో పాటు చర్మ సౌందర్యానికి ఉపకరిస్తాయి. విభిన్నమైన రుచి కలిగి ఉండే.. వేరుశనగ గింజలను సౌత్ ఇండియన్స్ ఎక్కువగా ఉపయోగిస్తారు. అయితే చాలా మంది వేరుశనగలు తొక్క తీసేసి తింటారు. కానీ పల్లీలను తొక్కలతో తింటేనే చాలా మంచిది. అలాగే వేరుశనగ గింజల తొక్కల్లో ఆరోగ్యాన్ని పెంచే, రోజువారీ అవసరమయ్యే చాలా పోషకాలున్నాయి. వేరుశనగ తొక్కల్లో కూడా గుండె జబ్బులు, కాన్సర్, హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకునే గుణాలున్నాయి.

విటమిన్ సీ, గ్రీన్ టీ కంటే వేపిన వేరు శనగ గింజలకు ఉండే తొక్కల్లో యాంటీఆక్సిడెంట్ కంటెంట్ ఎక్కువగా ఉంది. పీనట్ స్కిన్‌లో ఉండే ఫైబర్... శరీర అధిక బరువును తగ్గిస్తోంది. చిత్రమేంటంటే మామూలు వేరు శనగ గింజల కంటే వేపిన వేరుశనగ గింజల తొక్కలకు ఎక్కువ విష వ్యర్థాల్ని అడ్డుకునే శక్తి ఉన్నట్లు 2012లో జరిపిన పరిశోధనల్లో తేలింది. అదే విధంగా.. వీటిలో పొటాషియం అధికంగా ఉంటుంది. సోడియం తక్కువగా ఉంటుంది. కాబట్టి బీపీ ఉన్నవారికి ఇవి ఉపయోగపడతాయి.

# చూయింగ్ గమ్‌లు తింటున్నారా..



ప్రపంచ వ్యాప్తంగా ఏటా 374 బిలియన్ల చూయింగ్ గమ్‌లు అమ్ముడవుతున్నాయి. మనలో చాలా మంది రక రకాల తిను బండారాలను తినేందుకు ఇష్టపడినట్లే చూయింగ్ గమ్‌లను తినేందుకు కూడా చాలా మంది ఆసక్తి చూపిస్తుంటారు. ఈ క్రమంలోనే మనం సరాసరి 187 బిలియన్ల గంటలను కేవలం చూయింగ్ గమ్ తినేందుకే వెచ్చిస్తున్నామని కూడా పరిశోధనలు చెబుతున్నాయి. అయితే ఇప్పుడు చెప్పబోయే విషయం తెలిస్తే ఇకపై చూయింగ్ గమ్ అంటే ఇష్టం లేని వారు కూడా దాన్ని అమితంగా తినేస్తారు. ఎందుకంటే చూయింగ్ గమ్‌లను తినడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి మరి..! అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం. చూయింగ్ గమ్ లను తినడం వల్ల మెదడు పనితీరు పెరుగుతుందట, ఏకాగ్రతగా పనిచేస్తారని సైంటిస్టులు చేపట్టిన పరిశోధనల్లో వెల్లడైంది.

అలాగే మెదడు యాక్టివ్ గా కూడా మారుతుందట. చూయింగ్ గమ్‌లను నమలడం వల్ల దంత సమస్యలు రాకుండా ఉంటాయని సైంటిస్టులు చెబుతున్నారు. దంత క్షయం రాకుండా ఉండాలంటే చూయింగ్ గమ్‌లను నమలాలని వైద్యులు చెబుతున్నారు. అయితే షుగర్ ఫ్రీ చూయింగ్ గమ్‌ను నమిలితేనే ఈ ప్రయోజనం కలుగుతుంది. చూయింగ్ గమ్‌ను తినడం వల్ల ఒత్తిడి తగ్గుతుందని సైంటిస్టులు చేపట్టిన పరిశోధనలు తెలుపుతున్నాయి. బాగా టెన్షన్, ఆందోళన, ఒత్తిడి ఉన్నప్పుడు చూయింగ్ గమ్‌ను తింటే వెంటనే ఆ పరిస్థితి నుంచి బయట పడవచ్చని సైంటిస్టులు చెబుతున్నారు. కనుక మీరు కూడా బాగా ఒత్తిడికి లోనవుతుంటే.. వెంటనే ఒక చూయింగ్ గమ్‌ను నమిలేయండి, ఒత్తిడి తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి చూయింగ్ గమ్ ఎంత గానో ఉపయోగపడుతుంది. ఆకలిగా ఉన్న వారు చూయింగ్ గమ్‌ను తింటే ఆకలి చచ్చిపోతుందట. అందువల్ల ఆహారం తక్కువగా తీసుకుంటారు. ఫలితంగా శరీరానికి అందే క్యాలరీలు కూడా తగ్గుతాయి. దీంతో అధిక బరువు తగ్గుతారు.


## స్కిన్‌టోన్ పెంచే ప్యూమిస్ స్టోన్

సాధారణంగా ప్యూమిస్ స్టోన్‌ను పాదాల స్క్రబింగ్‌కు మాత్రమే ఉపయోగిస్తూ ఉంటాం. కానీ చర్మపు మృత కణాల్ని తొలగించటంతోపాటు అవాంఛిత రోమాల్ని కూడా ప్యూమిస్ స్టోన్ తొలగించగలదు. పొడి చర్మానికి మేలు: పొడి చర్మం కలిగినవారు సబ్బు నీళ్లలో నానబెట్టిన ప్యూమిస్ స్టోన్‌తో ఒళు రుద్దుకుంటూ ఉండాలి. ముందుగా ఆయిల్ మసాజ్ చేసుకుని ఆ తర్వాత ప్యూమిస్ స్టోన్‌తో రుద్దుకుంటూ ఉంటే మృత కణాలు తొలిగి పొడి చర్మం తేమగా తయారవుతుంది.



స్కిన్‌టోన్ కోసం: స్కిన్‌టోన్ పెరగాలంటే ప్రతిరోజూ ప్యూమిస్ స్టోన్‌తో శరీరానికి సున్నితంగా మసాజ్ చేయాలి. ఇలా చేస్తే రక్త ప్రసరణ బాగా జరిగి చర్మం మెరుస్తూ ఉంటుంది. ఇందుకోసం స్నానం చేసేటప్పుడు సబ్బు రుద్దుకున్న తర్వాత ప్యూమిస్ స్టోన్‌తో శరీరమంతా వృత్తాకారంలో మసాజ్ చేయాలి. అవాంఛిత రోమాలు తొలగాలంటే: ముఖంపై ఉన్న అవాంఛిత రోమాలను తొలగించటం కోసం కూడా ప్యూమిస్ స్టోన్‌ను ఉపయోగించొచ్చు. ఇందుకోసం ఫేస్ ప్యాక్ వేసుకున్న తర్వాత దాన్ని తొలగించటం కోసం ప్యూమిస్ స్టోన్ వాడాలి. అయితే ఆరిపోయిన ఫేస్‌ప్యాక్‌ను కొద్ది నీళ్లతో తడిపి మెత్తబడిన తర్వాతే ప్యూమిస్ స్టోన్‌తో రుద్దాలి.

# బీపీతో గుండె ఆగడం ఖాయమంటా..!



బీపీ.. ఇప్పుడు ఇది వాడుక పదం. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరుకు ప్రతి ఒక్కరు బీపీ.. బీపీ.. తెప్పియకు అని డైలాగ్ వేస్తారు. కానీ ఈ బీపీ చాలా డేంజర్ అని చాలామందికి తెలియదు. అయితే ఈ బీపీ వల్ల ఒక్కో సారి గుండెపోటు కూడా వస్తుంది. ఈ బీపీ ఎక్కువగా టెన్షన్ పడటం వల్ల.. ఎక్కువగా ఉప్పు, కారం వంటివి తీసుకోవటం వల్ల వస్తుంది. అయితే అధిక బీపీ వల్ల గుండె కవాటాల్లో లోపాలు ఎక్కువగా ఏర్పడే అవకాశాలు ఉన్నాయని ఆక్స్‌ఫర్డ్ పరిశోధనలో తేలింది. చిన్న వయసులో అధిక రక్తపోటు లక్షణాలు కనిపిస్తే గుండె నుంచి శరీరభాగాలకు రక్త సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతాయి అని.. దీనివల్ల గుండెపోటు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని వెల్లడైంది. ముఖ్యంగా గుండెలోని మిట్రల్ కవాటాలకు సమస్యలు తలెత్తుతాయని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ కాజిమ్ రహిమి వెల్లడించారు. దీనివల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, త్వరగా అలసిపోవటం వంటి లక్షణాలు ఎక్కువగా కనిపిస్తాయని చెప్పారు. అయితే అలాంటి వారు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి.. లేదు అంటే ఇబ్బందులు పడక తప్పదు.

# నచ్చింది తింటూనే నాజూగ్గా...



పాత రోజుల్లో సన్నగా ఉన్నవారిని బాగా తినాలని పెద్దలు చెబుతుండేవారు. అదే ఇప్పుడైతే కాస్త బొద్దుగా కనిపిస్తే చాలు పెద్దలే డైటింగ్ చేయమని చెబుతున్నారు. చదువుకునే వారు, నిపుణుల మొదలు సామాన్యుల వరకు వీలున్నత మేర సన్నగా ఉండటానికే ఇష్టపడుతున్నారు. అలాగే సన్నబడే ప్రయత్నంలో అనారోగ్యకర ఆహార, వ్యాయామ నియమాలను పాటించి లేనిపోని సమస్యలనూ కొని తెచ్చుకుంటున్నారు. అందుకే సన్నబడాలనుకునే వారు నచ్చింది తినటం మానుకోకుండానే నాజూగ్గా ఉండేందుకు దోహదపడే కొన్ని అంశాల మీద దృష్టి పెట్టాలి. చాలా మంది పొరబాటు పడుతున్నట్లు ఆహారానికి తగిన వ్యాయామం చేయాల్సిన పని లేదు . శరీర పరిస్థితి, స్వభావం, బరువు తదితర అంశాల ప్రాతిపదికన కనీస స్థాయిలో వ్యాయామాలు చేస్తూ పోవాలి.

– ఒకేసారి సన్నబడాలని ఏమీ తినకుండా పొట్టను ఖాళీగా ఉంచితే గ్యాస్ ఏర్పడే ఇబ్బంది ఉన్నందున ప్రతి మూడు, నాలుగు గంటలకు కొంచెం కొంచెం ఆహారం తప్పక తీసుకోవాలి. తీసుకునే ఆహారంలో గింజలు, పప్పు ధాన్యాలు, పండ్లు, కూరగాయలు, ఆకు కూరలు ఉండేలా చూసుకోవాలి. వాటిని ఎప్పుడు ఎలా తినాలనే ప్రణాళిక ఉండాలి. ఎక్కువ సేపు శక్తిని నిలిపే ప్రోటీన్స్, పీచు అధికంగా ఉండే ఆహారం తీసుకోవటం మరచి పోవద్దు. చక్కెర తక్కువ ఉన్న పదార్థాలు తీసుకోవాలి.

చక్కెరకు బదులుగా బెల్లం, తేనె, ఖర్జూరాలు, పటిక బెల్లం వంటివి వాడాలి. రోజుకి 10– 12 గ్లాసుల నీరు తాగాలి. 60 నుంచి 70 శాతం ఆహారం, మిగిలిన 30 నుంచి 40 శాతం నీటిని తీసుకోవాలి. పిజ్జా, బర్గర్స్ స్థానంలో గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులు తీసుకోవాలి. మూడు నాలుగు వారాలకొకసారి మాత్రమే డైట్ ప్లాన్‌ను మార్చాలి. తరచూ మార్చడం వలన జీవప్రక్రియ దెబ్బతినే ప్రమాదముంది. అలాగే తెల్లవారుజామున కనీసం గంట పాటు చేసే వాకింగ్ ఆరోగ్యానికి చాలా మంచిది. దీనివల్ల శరీరం అంతా బాగా కదలి అన్ని అవయవాలూ చురుగ్గా పనిచేయటం మొదలవుతుంది. ఉదయం వీలు కాకపోతే సాయంత్రం అయినా పర్వాలేదు. ఎప్పుడూ ఒకేరకమైన వ్యాయామాలు కాకుండా శరీర అవసరాలకు తగిన వ్యాయామాలు చేయాలి. ఒకరోజు వ్యాయామం చేసి రెండు రోజులు మానుకోవటం వల్ల ఆశించిన ఫలితాలు రాకపోగా లేనిపోని ఇబ్బందులు వస్తాయి.

## నోరూరించే 'మటన్ బిర్యానీ'



కావాల్సిన పదార్థాలు:బాస్మతి రైస్– ఒక కేజీమటన్– ఒక కేజీధనియాల పొడి– అర టీ స్పూన్అల్లం వెల్లుల్లి పేస్ట్ – ఒక టీ స్పూన్ గరం మసాలా పొడి– అర టీ స్పూన్వేగించిన ఉల్లి ముక్కలు– ఒక కప్పుఉప్పు– రుచికి సరిపడా పెరుగు– అర కప్పు నిమ్మరసం– కొద్దిగాకారం– రెండు టీ స్పూన్లుఆయిల్– సరిపడాబిర్యానీ ఆకులు– నాలుగు నెయ్యి– అర కప్పుజీడిపప్పు– కొద్దిగాకొత్తిమీర– కొద్దిగా

తయారీ విధానం:ముందుగా మటన్‌ను ఒక గిన్నెలోకి తీసుకుని అందులో అల్లం వెల్లుల్లి పేస్ట్, గరం మసాలా , నిమ్మరసం, వేగించిన ఉల్లిముక్కలు కొన్ని, పెరుగు, కొత్తిమీర , ధనియాల పొడి , నూనె వేసి బాగా కలిపి రెండు నుంచి మూడు గంటల పాటు ఉంచాలి. ఆ తర్వాత పాన్ తీసుకుని అందులో నీళ్లు పోసి.. అందులో గరంమసాలా, బిర్యానీ ఆకులు వేయాలి. ఎసరు ఉడుకుపట్టగానే కడిగిపెట్టుకున్న బాస్మతి బియ్యం వేయాలి. బియ్యం సగం ఉడికాక ఎసరు వంపేయాలి. ఇప్పుడు ఫ్లాట్‌గా ఉన్న గిన్నె తీసుకుని అందులో ముందు నానబెట్టిన మటన్‌ను ఒక పొరలా వేయాలి. ఆ తర్వాత సగం ఉడికిన బియ్యాన్ని వేసి పైన నెయ్యి వేయాలి. ఇలా రెండు పొరలు వేసి మూత పెట్టి ఆవిరి బయటకు రాకుండా గిన్నెను, మూతను కలిపి మైదాతో మూసేయాలి. మండుతున్న బొగ్గులు మూతమీద వేయాలి. 20 నిమిషాల తర్వాత మూతను తీసి కొత్తిమీర, జీడిపప్పు, వేగించిన ఉల్లిపాయ ముక్కలతో డెకరేట్ చేస్తే సరిపోతుంది. అంతే మటన్ బిర్యానీ రెడీ..!

## శీతాకాలంలో పసుపును ఇలా వాడితే..

శీతాకాలంలో పసుపును ఆహారంలోతప్పక చేర్చుకోవాలి. పసుపులో కర్క్యుమిన్ అనే పదార్థం ఉంటుంది. ఇదో అద్భుత ఔషధంలా పనిచేస్తుంది. పసుపును కూరలు, కాఫీ, స్మూతీలతో కలిపి తీసుకోవడం వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుందంటున్నారు ఆరోగ్య నిపుణులు.

పసుపును, నల్ల మిరియాల పొడితో కలిపి తీసుకుంటే చక్కటి ఫలితాలు కనిపిస్తాయట. ఎందుకంటే పసుపుతో కలిసిన మిరియాల పొడి, అధిక వేడిని శరీరం పీల్చేసే కారకంలా పని చేస్తుంది. పసుపు కలిపిన పాలు తాగటం వలన ఆడవాళ్ళలో నెలసరి సమయంలో వచ్చే కడుపు నొప్పి, నడుము నొప్పి, చిరాకు వంటివి దరి చేరకుండా ఉంటాయి.



పసుపులో ఉండే యాంటి ఫంగల్, యాంటి వైరల్ గుణాలు రోగ నిరోదక శక్తిని పెంచుతాయి. తద్వారా మన శరీరం తొందరగా ఇన్‌ఫెక్షన్ల భారీన పడకుండా కాపాడుతాయి. డయాబెటిస్ ఉన్నవాళ్ళు పసుపు కలిపిన పాలు తాగటం వలన రక్తంలో ఉన్న చక్కెరను తగ్గిస్తుంది. దీని వలన షుగర్ అదుపులో ఉంటుందంటున్నారు ఆరోగ్య నిపుణులు.

# ఈ రోటీ తింటే షుగర్ సమస్యకి చెక్ పెట్టినట్లే....



ప్రపంచవ్యాప్తంగా డయాబెటిస్ చాలా మందిని పట్టి పీడిస్తుంది. షుగర్ సమస్య చాలా మంది జనాలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య. డయాబెటిస్ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. ఇది నయంకాని వ్యాధి, ఈ వ్యాధి ఉన్న ప్రతిఒక్కరు రక్తంలోని చక్కెర స్థాయిలను బాలన్స్ చేయడం ఒక్కటే దీనికి మార్గం. అలా బాలన్స్ చేయడంలో వారు తీసుకునే ఆహారం ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఇలా షుగర్ వ్యాధిని తగ్గించుకోవడానికి లేదా అదుపులో పెట్టుకోవడానికి స్టఫ్ రోటీని తినండి. కచ్చితంగా షుగర్ వ్యాధి తగ్గిపోతుంది..

కావాలసిన పదార్థాలు... రాగి పిండి- 1/2 కప్పు , గోధుమ పిండి- 1/2 కప్పు , నీరు తగినంత, ఉప్పు రుచికి సరిపడేంత తీసుకోవాలి... స్టఫింగ్ కోసం...కాకరకాయ (తరిగిన) - 1 టేబుల్ స్పూన్, మెంతి ఆకులు (తరిగిన) - 2 టేబుల్ స్పూన్లు, బచ్చలికూర (తరిగిన) - 2 టేబుల్ స్పూన్లు, కాలీఫ్లవర్ (తురిమిన) - 2 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి (చిన్నగా తరిగినది) - 1 స్పూన్, అల్లం (తరిగిన) - 1/2 స్పూన్, ఉప్పు- రుచికి సరిపడినంత, నూనె - 1 స్పూన్

తయారు చేయు విధానం... రాగిపిండి అర కప్పు , గోధుమ పిండి అరకప్పు తీసుకోని తగినంత నీళ్లు, ఉప్పు వేసి బాగా మెత్తగా అయ్యేవరకు కలపండి. మీకు కావాలనుకున్న సైజులో పిండిని గుండ్రంగా చేసి పక్కన పెట్టుకోండి. ఇక స్టఫింగ్ కోసం తీసుకున్న కూరగాయలు అన్నింటిని, అల్లం, పచ్చిమిర్చి మరియు ఉప్పు లను వేసి మెత్తగా కలపండి. ఇప్పుడు విభజించిన పిండిలో ఒక భాగాన్ని బాల్ లాగా చుట్టండి. ఈ బాల్ మధ్యలో కొంత స్టఫ్ ను పెట్టండి. పిండిని అన్ని వైపుల నుండి మడిచి మూసివేయండి.

చిటికెడు నూనెను ఉపయోగించి స్టఫ్ మొత్తం రోటీ లోపల కవర్ అయ్యేలా గుండ్రంగా చెయ్యండి. కొంచెం పిండి ఉపయోగించి రోటీ చెయ్యండి. ఒక నాన్ స్టిక్ పాన్ మీద నెయ్యి లేదా నూనెతో కాల్చండి. విభజించిన పిండితో మిగిలిన రోటీలు చెయ్యండి. ఇక రోటీలను తినండి ఖచ్చితంగా షుగర్ వ్యాధి తగ్గిపోతుంది. డయాబెటిస్ కి ఉపయోగపడే, పౌష్టికమైన స్టఫ్ రోటీలను మీరు కూడా ప్రయత్నించండి.

# నిమ్మరసాన్ని ఇలా తాగడం వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో..



నిమ్మకాయ రంగు అంటే చాలా ఇష్టం ..ఇకపోతే రుచికి పుల్లగా ఉన్న ఈ నిమ్మను చూస్తే ఎవరికైనా నీళ్లు ఊరిపోవాల్సిందే.. అలాంటి నిమ్మకాయను బిరియాని నుంచి సలాడ్ వరకు అన్నిట్లో వాడతారు.. ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఎక్కువగానే ఉన్నాయని అంటున్నారు వైద్య నిపుణులు.. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..పుల్లగా ఉన్న ఈ నిమ్మ వల్ల శరీరానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలుస్తోంది.. ఎన్నో అధ్యయనాలు నిమ్మ పై పరిశోధనలు జరిపి ఎన్నో ఆరోగ్య సూత్రాలను తెలిపారు. శరీరంలో పేరుకు పోయిన అధిక కొవ్వును నిమ్మ ఇట్లే కరిగిస్తుంది..అధిక బరువుతో బాధ పడే వారు నిమ్మరసం తాగితే రక్తసరఫరా మెరుగుపడటంతో పాటు గుండె సంబంధిత సమస్యలు దూరమవుతాయి. మధుమేహంతో బాధ పడే వాళ్లు నిమ్మరసం తాగితే షుగర్ లెవెల్స్ అదుపులోకి వస్తాయి. మానవ శరీరంలో పేరుకుపోయిన వ్యర్థాలను ఈ నిమ్మరసం ఇట్లే తొలగిస్తుంది. . కడుపులో తిప్పడం లేదా షుగర్, బిపి లెవెల్స్ తగ్గినప్పుడు కాసింత నిమ్మరసం తీసుకుంటే వెంటనే ఉపశమనం పొందవచ్చు. శరీరానికి కావలసిన పోషకాలను అందిస్తుంది.. ఇకపోతే చర్మ రక్షణకు కావలసిన విటమిన్లు ఇందులో పుష్కలంగా ఉంటాయి.. సి విటమిన్ తో పాటుగా మరి కొన్ని నిమ్మలో ఉంటాయి.. అందుకే నిమ్మ జాతి కాయలు అన్నీ కూడా ఆరోగ్యానికి మేలు చేస్తాయి..రోజూ నిమ్మరసం తాగితే మానసిక ఒత్తిడి తగ్గి ప్రశాంతత చేకూరుతుంది. వయస్సు పెరిగినా ముడతలు పడకుండా చేయడంలో నిమ్మరసం సహాయపడుతుంది. కలుషిత నీరు తాగి అనారోగ్యం బారిన పడితే నిమ్మరసం తాగితే ఉపశమనం కలుగుతుంది. నిమ్మరసంలో ఉండే సిట్రిక్ యాసిడ్ చిన్న చిన్న రాళ్లను కరిగిస్తుంది. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉండటం వల్లే వైద్యులు నిమ్మరసం తాగాలని సూచిస్తూ ఉంటారు. కడుపులో మంట, మొదలగు జీర్ణాశయానికి సంబందించిన సమస్యల నుంచి ఉపశమనం పొందాలంటే రోజులో ఒకసారి కాసింత నిమ్మరసం తీసుకుంటే మంచిదని అంటున్నారు..

# జుట్టు మందంగా, మెరిసేలా మెంతిని వాడండి



జుట్టు యొక్క మంచి పెరుగుదల చెడు జుట్టును నయం చేయడానికి మెంతులను ఉపయోగించడం అవసరం. చుండ్రు ఉచ్చ్వాసంతో పాటు, మెంతులు కూడా జుట్టుకు బలాన్ని ఇస్తాయి. మెంతి వాడకం తెల్ల జుట్టు నుండి బట్టతల వరకు సమస్యలను తొలగిస్తుంది. ఈ రోజుల్లో కాలుష్యం నిండిన వాతావరణం, ఒత్తిడి, హార్మోన్ల మార్పు లేదా అనేక ఇతర సమస్యల వల్ల జుట్టు రాలడం సర్వసాధారణమైంది. ఈ కారణంగా మీ జుట్టు రాలడం, సన్నబడటం, అకాల తెల్లబడటం సమస్య వేగంగా పెరుగుతోంది. అటువంటి పరిస్థితిలో, మెంతులు వాడటం వల్ల మీ జుట్టు మందంగా ఉంటుంది.

మెంతులు మీ జుట్టుకు ఎలా ఉపయోగపడతాయో తెలుసుకోండి. కరివేపాకును 2 టేబుల్ స్పూన్లు నానబెట్టి మెంతులు వేసి మెత్తగా రుబ్బుకోవాలి. ఈ పేస్ట్ ను జుట్టుకు అప్లై చేసిన కొద్ది నిమిషాల తరువాత షాంపూతో కడగాలి. రోజూ వాడటం ద్వారా జుట్టు రాలడం సమస్యను అధిగమిస్తారు. మెంతి గింజలను 1 కప్పులో రాత్రిపూట నానబెట్టండి. ఉదయం, దీన్ని రుబ్బు మరియు 1 టేబుల్ స్పూన్ నిమ్మరసం మరియు 2 టేబుల్ స్పూన్లు పెరుగు కలపాలి. తరువాత జుట్టు మీద అప్లై చేసి 30 నిమిషాలు అలాగే ఉంచండి. ఆ తర్వాత జుట్టును షాంపూతో కడగాలి. ముసుగు వారానికి 2 సార్లు వాడండి. ఇది చుండ్రు సమస్యను పరిష్కరిస్తుంది.

మెంతి పొడిని వారానికి 2 సార్లు రాయండి. మీ జుట్టు పొడిగా మరియు పొడిగా ఉంటే, అప్పుడు మెంతి గింజలను రుబ్బు మరియు అందులో కొబ్బరి లేదా బాదం నూనె కలపాలి. ఇది జుట్టు మెరిసే మరియు మృదువైనదిగా చేస్తుంది. జుట్టు మందంగా ఉండటానికి, మెంతి గింజల పొడి తయారు చేసి, కొబ్బరి లేదా ఆలివ్ నూనె వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు మీద పూయండి మరియు కొంత సమయం తరువాత కడగాలి. మెంతి గింజలను ఉపయోగించి జుట్టు తక్కువ తెల్లగా ఉంటుంది. జుట్టు యొక్క కండిషనింగ్ చాలా ముఖ్యం. కండిషనింగ్ జుట్టును మృదువుగా, మృదువుగా మెరిసేలా చేస్తుంది. మెంతులను రాత్రిపూట నానబెట్టి ఉంచండి మరియు ఉదయం పేస్ట్ చేయండి. జుట్టులో పెట్టిన తర్వాత కడగాలి. ఈ నేచురల్ కండీషనర్ మార్కెట్లో లభించే ఇతర కండీషనర్ల కన్నా మంచిది.

# మీరు కొన్న తేనె అసలుదా, కల్తీ జరిగినదా.. ఇలా గుర్తించండి..!



కరోనా నేపథ్యంలో ప్రస్తుతం జనాలందరూ తమ శరీర రోగ నిరోధక శక్తిని పెంచుకునే పనిలో పడ్డారు. అందులో భాగంగానే వారు నిత్యం అనేక రకాల పదార్థాలను తీసుకుంటున్నారు. వాటిల్లో తేనె కూడా ఒకటి. తేనెలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. దగ్గు, జలుబు, గొంతు ఇన్‌ఫెక్షన్లను తగ్గించడంలో తేనె బాగా ఉపయోగపడుతుంది. భారతీయులు ఎంతో పురాతన కాలం నుంచి తేనెను ఉపయోగిస్తున్నారు. అయితే తాజాగా పలు ప్రముఖ బ్రాండ్లు అమ్ముతున్న తేనెపై వివాదం నెలకొంది. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సీఎస్ఈ) చేపట్టిన పరీక్షల్లో మన దేశంలోని పలు ప్రముఖ బ్రాండ్లు అమ్మే తేనెలలో చాలా వరకు కల్తీవే ఉన్నాయని గుర్తించారు. అయితే తేనె అనే కాదు నిజానికి మనం ఏ పదార్థం అయినా సరే కల్తీ అయ్యేవి వాడకూడదు. వినియోగదారులుగా మనం పెట్టే డబ్బుకు అసలైన పదార్థాలను వాడే హక్కు ఉంటుంది. దీనిపై అవసరం అయితే మనం కన్‌జ్యూమర్ ఫోరంకు కూడా వెళ్లవచ్చు. అయితే తేనె విషయానికి వస్తే మనం వాడే తేనె అసలుదేనా, కల్తీ జరిగిందా? అనే విషయాన్ని మనం సులభంగా తెలుసుకోవచ్చు. అందుకు కింద సూచించిన టిప్స్ పాటించాలి. అవేమిటంటే.. తేనె కల్తీ జరిగిందా లేదా అన్న విషయాన్ని వెనిగర్ సులభంగా గుర్తిస్తుంది. ఒక గ్లాస్ నీటిలో కొద్దిగా వెనిగర్ కలపాలి. అనంతరం అందులో తేనె వేయాలి. ఆ మిశ్రమంలో నురుగు మొదలవుతుంది. అలా వస్తే ఆ తేనె నకిలీదని గుర్తించాలి. నురుగు రాకపోతే ఆ తేనె ఒరిజినల్ అనే విషయాన్ని గ్రహించాలి. స్వచ్ఛమైన తేనెను నీటిలో కలిపితే పూర్తిగా అందులో కరిగేందుకు టైం పడుతుంది. అలా కాకుండా మీరు కొన్న తేనె వెంటనే నీటిలో పూర్తిగా కలిస్తే దాన్ని నకిలీ తేనెగా గుర్తించాలి. అదేవిధంగా నీటిలో కలిపినప్పుడు తెల్లని మిశ్రమం గనక కనిపిస్తే అప్పుడు కూడా తేనెలో కల్తీ జరిగిందని తెలుసుకోవాలి. తేనెలో ఒక అగ్గిపుల్ల లేదా కాటన్ బడ్‌ను ముంచి వెలిగించాలి. మంట వస్తే ఆ తేనె అసలుదని తెలుసుకోవాలి. అలా కాకుండా కాలిపోతే అది నకిలీ తేనె అని గుర్తించాలి.

# కార్తీక పురాణం -23వ అధ్యాయం




అగస్త్య ముని పల్కెను. అత్రి మునీంద్రా! పురంజయుడు యుద్ధమందు జయమొందిన తర్వాత ఏమి చేసెనో నాకు దెలియజెప్పుము. అత్రి పల్కెను. శత్రు బాధారహితమైన అయోధ్యా పట్టణమందు పురంజయ మహారాజు సమస్త ధనుర్ధారులలో శ్రేష్ఠుడై ఇంద్రతుల్య పరాక్రమవంతుడై సత్యవాదియు, సదాశుచియు, దాతయు, భోక్తయు, ప్రియవాదియు, రూపవంతుడును, అమిత కాంతియుతుడును, సమస్త యజ్ఞకర్తయును, బ్రాహ్మణ ప్రియుడును, ధనుర్వేదమందు వేదములందు శాస్త్రములందు ప్రవీణుడును, పూర్ణిమ చంద్రుడు జనులకు వలె స్త్రీ ప్రియుడును, సూర్యుడు వలె చూడ శక్యముగాని వాడును, శత్రువులను శిక్షించు వాడును, హరిభక్తి పరాయణుడును, బలయుతుడును, కామక్రోధలోభ మోహ మద మాత్సర్యములను జయించిన వాడును, కార్తిక వ్రతము చేత పాపములన్నియు నశింపజేసి కొనిన వాడై యుండెను. ఇట్లున్న పురంజయునకు విష్ణు సేవయందు బుద్ధి జనించి హరిని ఎట్లారాధింతును? ఏ దేశమందు ఏ మాసమందు ఏ క్షేత్రమందు సుఖముగా ఆరాధింతును? ఇట్లని చింతించుచున్న రాజుకు ఆకాశవాణి యిట్లనియె.

ఓ పురంజయా! శీఘ్రముగా కావేరికి పొమ్ము. అచ్చట శ్రీరంగమను దివ్యక్షేత్రమున్నది. అచ్చట శ్రీరంగనాథుడు వసించి యున్నాడు. కాబట్టి సంసారచ్ఛేదమును జేయువాడగు శ్రీరంగ నిలయుని సేవిన్చుమని చెప్పి ఊరకుండెను. ఆ మాట విని రాజు అయోధ్యా పట్టణమును విడిచి తన చతురంగ బలములతోను అనేక క్షేత్రములను తీర్థములను జూచుచు కావేరీ మధ్యనున్న శ్రీరంగము చేరెను. కార్తికమాసమంతయు అచ్చట ఉంది కావేరీ మధ్యము, నివాసముగా గలవాడిన శేష శాయియయిన విశ్వమంగళుడైన శ్రీరంగనాథ స్వామిని పూజించుచు కార్తిక వ్రతమును శాస్త్రోక్తముగా జేసెను. కృష్ణా, కృష్ణాయని గానము చేయుచు గోవిందా, వాసుదేవా యని నిరంతరమూ కీర్తించుచు, విష్ణు పూజా పరాయణుడై స్నాన దాన జప హోమములు దేవాభిషేకములు చేయుచు శేషశాయి శ్రీరంగనాథుని విధియుక్తముగా ఆరాధించి మాసమంతయు ఇట్లు వ్రతము సల్పి మాసాంతమందు ఉద్యాపన చేసి తన పట్టణమును గురించి బయలుదేరెను. మధ్యనున్న దేశములను జూచుచు సమృద్ధమైన తన దేశమునకు పోయి అందున్న అయోధ్యా పట్టణమును జూచెను. ఆ అయోధ్య అనేక రాష్ట్రములకు అలంకారమై సంతోషముతోను, పుష్టితోను గూడిన జనులు గలిగినదియు, దృఢముగానున్న యంత్రములు గడియలు గలిగినదియు అగడ్తలు గలిగినదియు, గుర్రములతోను, ఏనుగులతోను, రథములతోను నిండియున్నదియు, గృహ గోపురముల వెంట వీధులు గలిగినదియు, అనేక వర్ణములు గల పతాకములు గలదియు, వాయువుచేత చలింప జేయబడుచున్న పతాకములు గలదియు, అనేక భటులు కలదియు అనేక దేశ వాసులతో గూడినదై యుండెను. అచ్చట స్త్రీలు సుందరులును, హంసల వలే, ఏనుగుల వలె నడుచు వారును, చెవుల వరకునుండు విశాల నేత్రములు గలవారును, గొప్ప పిరుదులు గలవారును, సన్నని నడుము గలవారును, బలిసిలావుగా వున్న కుచములు గలవారును, మంచి వస్త్రములు గలవారును, సమస్త భూషణ భూషితలుగా నుండిరి. అచ్చటి వేశ్యలు సంగీతమందు, నృత్యమందు నిపుణులును, సౌందర్యముతోను, లావణ్యముతోను గూడియున్న వారును, నిత్యమానంద యుక్తులు, మదోన్మత్తులును సమస్త స్త్రీ గుణ భూషితలై చూచుటలోను, మాట్లాడుట లోను బహు నేర్పరులై సభలలోను రాజమార్గముల లోను రచ్చలలోను ఆటలాడుచుండువారి యుండిరి.

అచ్చట కుల స్త్రీలు గుణవంతులై సర్వాభరణ భూషితలై పాతివ్రత్య పరాయణలై యుండిరి. ఓ అగస్త్య మునీంద్రా అచ్చటి మనుజులందరు తమ తమ వర్ణాశ్రమ ధర్మములందు ఉండిరి. పురంజయుడిట్లున్న పట్టణమును జూచి సంతోషించెను. 'యధారాజా తథా ప్రజా' అను న్యాయమును బట్టి రాజు న్యాయ వర్తనుడైన ప్రజలును న్యాయమందే యుందురు గదా! పురజనులందరును రాజు వచ్చుటను విని వేలవేలు గూడి ఎదుర్కొనిరి. రాజు మీద పేలాలు పుష్పములు చల్లిరి. రాజు పట్టణమును బ్రవేశించి తన యింటి ముందు ప్రవేశించినది మొదలు ధర్మ యుక్తముగా భూమిని పరిపాలించెను.

తరువాత కుమారులు మనుమలు గలవాడై అనేక భోగములననుభవించి చివరకు కుమారునికి రాజ్యభారమును అప్పగించి తన భార్యతో కూడా వనమునకు పోయి వానప్రస్థాశ్రమమవలంబించి కార్తి వ్రతమును విడువక చేయుచు హరిభక్తిని స్థిరముగా చేసి దానిచేత వైకుంఠ లోక వాసియై సుఖముగా నుండెను. అగస్త్య మునీంద్రా! కార్తిక వ్రతము మహా మహిమ గలది. ఈ కార్తిక ధర్మము హరికి ప్రియకరము. కార్తిక వ్రతమును జేయువాడు పరమ పదమును బొందును. అవశమై చేసినను ఉత్తమగతి పొందును. సమస్త సౌఖ్యములను యిచ్చునదియు, కలికల్మష నాశకారియు నైన కార్తిక వ్రతమును జేయని మనుష్యుడు దుఃఖమును బొందును. హరిభక్తి యుక్తుడై శుచితో ఈ అధ్యాయమును వినువాడు సమస్త పాతకములను నశింపజేసికొని పునరావృత్తి రహితమైన మోక్షమును పొందును.

# లలితా సహస్రనామం పుట్టిన చోటు!



ప్రతి క్షేత్రానికీ తనదైన ప్రత్యేకత ఉంటుంది. అయితే తమిళనాడులోని తిరుమీయచూరు అనేక విశేషాల సమాహారం. శ్రీహరి వాహనమైన గరుత్మంతుడు, సూర్యుడి రథ సారథి అనూరుడు, రామాయణ గాథలోని వాలి సుగ్రీవులతో పాటు శనీశ్వరుడు, యముడు కూడా ఇక్కడే జన్మించారనీ, దివ్యమైన లలితా సహస్రనామం ఆవిర్భవించిన ప్రదేశం ఇదేనని స్థలపురాణం చెబుతోంది. దాని ప్రకారం... పూర్వం దేవతలనూ, మునులనూ పండాసురుడనే రాక్షసుడు హింసిస్తూ ఉండేవాడు. అతని బాధ తప్పించాలని అమ్మవారిని వారు శరణు కోరారు. అప్పుడు శ్రీచక్ర రథంపై రౌద్రమూర్తిగా దిగివచ్చిన ఆదివరాశక్తి ఆ రాక్షసుణ్ణి సంహరించింది. తన రౌద్రం శాంతించడానికి ఆమె తిరుమీయచూరు ప్రాంతంలో తపస్సు చేసింది. వాగ్దేవతలను సృష్టించి, తనను స్తోత్రం చేయమని ఆదేశించింది. ఆ వాగ్దేవతలు పలికిన అమ్మవారి నామాలే శ్రీ లలితా సహస్రనామంగా రూపుదిద్దుకున్నాయి. శ్రీ లలితాంబికగా ఇక్కడ అమ్మవారు కొలువయింది. ఈ ఆలయంలో శివుడు మేఘనాథస్వామిగా దర్శనమిస్తాడు.

అమ్మవారు అలిగి, ముఖం పక్కకు తిప్పుకొంటే, స్వామివారు బుజ్జగిస్తున్నట్టు ఒక విగ్రహం ఈ ఆలయంలో కనిపిస్తుంది. మరెక్కడా కనిపించని ఇలాంటి విగ్రహం వెనుక ఆసక్తికరమైన కథలున్నాయి. కశ్యప ముని, ఆయన భార్యలు వినత, కద్రువ సంతానం కోసం శివుడిని వేడుకున్నారు. వినత, కద్రువులకు చెరో గుడ్డునూ శివుడు ఇచ్చి, ఏడాదిపాటు వాటిని జాగ్రత్తగా కాపాడాలని ఆదేశించాడు. వినత తీసుకున్న గుడ్డు నుంచి ఏడాది తరువాత గరుత్మంతుడు పుట్టాడు. కద్రువకు ఇచ్చిన గుడ్డు ఏ మార్పూ లేకపోవడంతో ఆమె ఆ గుడ్డును పగలగొడుతుంది. అందులో పూర్తిగా ఎదగని బిడ్డ కనిపిస్తాడు. ఆవేదన చెందిన కద్రువ మళ్ళీ ప్రార్థించగా, శివుడు ప్రత్యక్షమై, ఆ బిడ్డ సూర్యుడికి రథసారథి అవుతాడని ఆశీర్వదించాడు. అతడే అనూరుడు లేదా అరుణుడు. కైలాసం వెళ్ళి, శివ దర్శనం కోసం అనూరుడు తపస్సు చేస్తాడు. 'ఊరువులు లేని నువ్వు కైలాసానికి ఎలా వెళ్తావ'ని సూర్యుడు హేళన చేస్తాడు. అనూరుడి తపస్సు ఫలించి, శివుడు దర్శనమివ్వడమే కాకుండా... అతణ్ణి ఎగతాళి చేసిన సూర్యుణ్ణి శపిస్తాడు. దీంతో సూర్యుడు తన తేజస్సును కోల్పోతాడు. శాప పరిహారం కోసం సూర్యుడు ప్రార్థిస్తే, ఏడు నెలల పాటు తననూ, పార్వతినీ ఏనుగుపై ఆకాశంలో ఊరేగించాలని శివుడు ఆదేశిస్తాడు.. ఏడో నెల పూర్తవడానికి కొన్ని నెలల రోజుల ముందు, 'నా శాప విముక్తి సంగతి ఏమయింద'ని శివుణ్ణి సూర్యుడు అడిగాడు. దీనికి ఆగ్రహించిన పార్వతి గడుపు పూర్తవకుండా శాప విమోచనం కోరడమేమిటంటూ సూర్యుణ్ణి శపించడానికి లేస్తుంది. ఆమె శాపానికి సూర్యుడు గురైతే లోకమంతా పూర్తిగా అంధకారంలో నిండిపోతుందని గ్రహించిన శివుడు ఆమెను బుజ్జగించి, సూర్యుడికి శాపవిమోచన ప్రసాదిస్తాడు. సూర్యుడికి తన తేజస్సు తిరిగి వస్తుంది. ఆ కథను ప్రతిబింబించేదే ఈ విగ్రహమని స్థలపురాణం చెబుతోంది. గంగాదేవికి శివుడు తలపై... తనకన్నా ఉన్నతమైన స్థానం ఇచ్చాడని పార్వతి అలిగిందనీ, శివుడు ఆమెను బతిమాలాడనీ... ఆ సందర్భాన్ని ఈ విగ్రహం గుర్తు చేస్తుందనీ మరో కథ. ఇలాంటి విశిష్టతలున్న ఈ ఆలయానికి వెయ్యేళ్ళకు పైగా చరిత్ర ఉంది. ఈ గుడి తమిళనాడులోని ముఖ్యపట్టణమైన కుంభకోణానికి సుమారు 35 కిలోమీటర్ల దూరంలో ఉంది. అయిదు అంతస్థుల రాజగోపురంతో సమున్నతంగా కనిపించే ఈ క్షేత్రంలో అనేక ఉప ఆలయాలున్నాయి.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332